## జూన్ 7 నుండి

### శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవం



**సంగం జూన్ 6 ప్రబాతవార్త** మండలకేంద్రమైన సంగంలో జూన్ 7 నుండి 9 వరకు శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవం కన్నుల పండుగగా జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యుత్ దీపాలంకరణతో,బాణా సంచ వేడుకలలో తపెట్లు ,తాళాలతో బ్యాండు మేళాలతో, పెద్దఎత్తున బాణా సంచ కాలుస్తు గంగమ్మ తల్లి జాతర మహోత్సవం కన్నుల పండుగగా జరగనుంది. భక్తులు పెద్దఎత్తున పాల్గోని అమ్మవారి కృపకు పాత్రాలు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## కండలేరులో 37.540 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, జూన్ 6, ప్రభాత వార్త** మండలంలోని కండలేరు జళాశయం లో శనివారం ఉదయానికి 37.540 టీయం సీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జళాశయం నుండి లో లెవల్ స్లూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు, హై లెవల్ కెనాల్ ద్వారా 50 క్యూసెక్కులు,కండలేరు హెడ్ రెగ్యులేటం ద్వారా 1280 క్యూసెక్కులు,హెడ్ రెగ్యులేటర్ పవర్ హౌస్ ద్వారా 715 క్యూసెక్కుల చోప్పున మొత్తం 2095 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రభుత్వ విద్యలో నవశకం

- మూలా పేటలో 20 కోట్లతో కార్పొరేట్ స్థాయిలో డీఎస్ఆర్ హైస్కూల్
- ప్రభుత్వ స్కూల్‌లో రోబోటిక్ ల్యాబ్
- అంతర్జాతీయ ప్రమాణాలతో ముస్తాబౌతున్న పాఠశాల
- 8 నెలల కాలంలో అంతర్జాతీయ స్థాయి స్కూల్ సిద్ధం
- మంత్రి నారాయణ



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త-వైద్యం** విద్యావ్యవస్థలో సరికొత్త చరిత్ర సృష్టిస్తూ నెల్లూరులో కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయి. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకొస్తున్న విప్లవాత్మక సంస్కరణల్లో భాగంగా, నెల్లూరు 39వ డివిజన్ మూలాపేటలో దాదాపు 20 కోట్ల రూపాయల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధమోతున్న డీఎస్ఆర్ ప్రభుత్వ హైస్కూల్‌ను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పరిశీలించారు. గత ప్రభుత్వం మూసివేసిన విఆర్ హైస్కూల్‌ని అంతర్జాతీయ ప్రమాణాలతో పునఃప్రారంభించారు. అదే స్ఫూర్తితో, ఇప్పుడు మూలపేటలో ఒక కోటలాంటి అద్భుతమైన స్కూల్ బిల్డింగ్‌ను డివిస్సార్ కనస్ట్రక్షన్స్ అధినేత దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేశారు. పనులను శనివారం మంత్రి నారాయణ పర్యవేక్షించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో అందుబాటులోకి వచ్చిన ఈ కొత్త ప్రాంగణంలో, 24,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో 14 హైటెక్ క్లాస్‌రూమ్‌లను కేవలం ఎనిమిది నెలల రికార్డు కాలపరిమితిలో పూర్తి చేసి ఫర్నిచర్‌ను సిద్ధం చేశారన్నారు. ఇందులో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, కంప్యూటర్ ల్యాబ్‌లతో పాటు రాష్ట్రంలోనే అత్యంత ఆధునికమైన రోబోటిక్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడం విశేషం అన్నారు. కేవలం చదువే కాకుండా, పిల్లల ఆటల కోసం బెంగళూరు నిపుణులతో ప్రత్యేకంగా సింథటిక్ ఎనామిల్ కోటింగ్ వేయించిన కబడ్డీ కోర్ట్, క్రికెట్ నెట్, హాఫ్ బాస్కెట్‌బాల్, రెండు బాడ్మింటన్ కోర్టులు మరియు చిల్డ్రన్ ప్లే ఏరియాలను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దారన్నారు. సురక్షితమైన ఆర్వో ప్లాంట్ తాగునీరు, ప్రథమ చికిత్స కోసం ప్రత్యేక సిక్ రూమ్ కూడా ఇక్కడ అందుబాటులోకి వచ్చాయన్నారు. స్కూల్ ఆధునీకరణకు ముందుకొచ్చి శరవేగంగా పనులు పూర్తి చేసిన సుధాకర్ రెడ్డిని ,వారి కుటుంబ సభ్యులను మంత్రి నారాయణ అభినందించారు. డివిస్సార్ కనస్ట్రక్షన్స్ అధినేత వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది ఆగస్టులో మంత్రి నారాయణ హైదరాబాద్ నుండి ప్రత్యేకంగా ఫోన్ చేసి నెల్లూరు మున్సిపల్ స్కూల్స్ డెవలప్‌మెంట్ ప్రపోజల్ పెట్టారన్నారు. ఆయనపై గౌరవంతో మూలాపేట హైస్కూల్‌ను 8 నెలల్లో కార్పొరేట్ స్థాయిలో నిర్మించడానికి అంగీకరించానని తెలిపారు. 2.5 ఎకరాల స్థలంలో, మొదటి ఫేస్ కింద 24,000 చదరపు అడుగుల్లో 14 క్లాస్‌రూమ్‌లు, అధునాతన ల్యాబ్స్, ఆర్ఓ ప్లాంట్, సిక్ రూమ్‌లతో పాటు బెంగళూరు నిపుణులతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన కబడ్డీ, క్రికెట్, బాస్కెట్‌బాల్, బాడ్మింటన్ కోర్టులను సిద్ధం చేశామన్నారు. ఈ నిర్మాణానికి సహకరించిన మూలాపేట ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ఆయన, నెల్లూరులో ఎంతోమంది ఉన్నా తనను నమ్మి ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన మంత్రి నారాయణకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మేయర్ దేవరకొండ సుజాత అశోక్, 39వ డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జ్ అన్నంగి ప్రసాద్, అధ్యక్షుడు మనోహర్, జనరల్ సెక్రటరీ మధురెడ్డి, ఉపాధ్యక్షుడు మురళి, దీనదయాళ్, విజయ్, నాని స్థానిక ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థినికి ఆర్థిక సాయం అందించిన

### నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త - వైద్యం** పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థినికి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అండగా నిలిచారు. విద్యార్ధిని ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షిస్తూ లక్ష రూపాయలు ఆర్థిక సాయాన్ని శనివారం అందజేశారు. కందుకూరు నియోజకవర్గం, ఉలవపాడు మండలం, కరేడు గ్రామపంచాయతీ పరిధిలోని అలాగాయపాలెం గ్రామానికి చెందిన కటారి శ్రీకన్య స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతూ, ఇటీవల విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో 587 మార్కులు సాధించి ప్రతిభ చాటింది. శ్రీకన్యకు చిన్నతనంలోనే తండ్రి రామయ్య మరణించగా, తల్లి సునీతమ్మ ఎంతో కష్టపడుతూ శ్రీకన్యతో పాటు మరో ఇద్దరు పిల్లలను పోషిస్తోంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ శ్రీకన్య సాధించిన అద్భుత మార్కుల గురించి తెలుసుకున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో శ్రీకన్యను అభినందించారు. అనంతరం ఆమె పైచదువుల నిమిత్తం లక్ష రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శ్రీకన్య భవిష్యత్తులో మరిన్ని ఉన్నత చదువులు చదివి, తన తల్లికి, గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. తమ కుటుంబ పరిస్థితిని గమనించి, పెద్ద మనసుతో ఆర్థిక సాయం అందించినందుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి విద్యార్థిని శ్రీకన్య, ఆమె తల్లి సునీతమ్మ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అర్హులందరికీ ఇళ్ల స్థలాలు అందించాలి



**కోవూరు, జూన్ 6 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో ఉన్న అర్హత కలిగిన లబ్దిదారులకు ఇళ్ల స్థలాలు తప్పక అందించేలా తగు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో శనివారం కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల తహసీల్దార్‌లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల సొంతింటి కలను పూర్తిస్థాయిలో నెరవేర్చేందుకు కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో ఇళ్ల స్థలాల ఎంపిక పంపిణీలో జరిగిన అవకతవకలను యుద్ధప్రాతిపదికన సరి చేయాలని అధికారులకు సూచించారు. వీలైనంత త్వరగా కోవూరు నియోజకవర్గంలోని అర్హులకు ఇళ్లు నిర్మించుకోవడానికి అనువైన స్థలాన్ని గుర్తించాలన్నారు. ఈ సమీక్షలో ఐదు మండలాల తహసీల్దార్లు సీహెచ్ సుబ్బయ్య, స్ఫూర్తిరెడ్డి, వెంకటేశ్వర్లు, మురళి, తదితరులు ఉన్నారు.

# నేడు స్వర్ణాల చెరువు ట్యాంక్ బండ్ వద్ద సామూహిక యోగా

- ప్రతి గ్రామంలో యోగా కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించాలి
- సిటిజన్ రిజిస్ట్రేషన్ల సంఖ్య పెంచాలి
- జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 6, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలోని స్వర్ణాల చెరువు ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఆలయం ట్యాంక్‌బండ్ వద్ద ఆదివారం ఉదయం 6 గంటలకు సామూహిక యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు తెలిపారు. యోగాంధ్ర 2026 కార్యక్రమాల నిర్వహణపై శనివారం జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డీఆర్వో విజయ్‌కుమార్ అన్ని మండలాల ఎంపీడీవోలు, తహశీల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21ను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు యోగాంధ్ర కార్యక్రమాలను జిల్లావ్యాప్తంగా పెద్దఎత్తున చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నెల్లూరు నగరంలోని స్వర్ణాల చెరువు వద్ద ఆదివారం సామూహిక యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి సంబంధించి నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. మానసిక ఆనందానికి, శారీరక దృఢత్వానికి యోగా ఒక దివ్యౌషధమని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. నగర ప్రజలందరూ ఈ సామూహిక యోగా కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని యోగాపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు యోగా ప్రదర్శనలు, యోగా పోటీలు నిర్వహించాలని ఎంపీడీవోలను ఆదేశించారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు పరిధిలోని సిబ్బంది యోగాంధ్ర వెబ్‌సైట్‌లో సిటిజన్ రిజిస్ట్రేషన్లను నమోదు చేయాలని సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోని అధికారులు, సిబ్బంది తమ పేర్లను యోగాంధ్ర వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. యోగా గురువులు, మాస్టర్ ట్రైనర్ల ఎంపికను పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆయుష్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం వరకు యోగాంధ్ర కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహించి ప్రజలకు యోగాను మరింత చేరువ చేసేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

# మత్స్యకారుల సమస్యలపై తక్షణమే స్పందించిన

- వీపీఆర్
- సొంత నిధులతో బకింగ్‌హామ్ కాలువ బ్రిడ్జి మరమ్మతులు
- ఎంపీ ల్యాడ్స్ ద్వారా సీసీ రోడ్డు నిర్మాణానికి హామీ



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త - వైద్యం** కందుకూరు నియోజకవర్గం, ఉలవపాడు మండలం, చాకిచెర్ల పరిధిలోని పెద్దపట్టపుపాళెం గ్రామానికి చెందిన మత్స్యకార సంఘ నూతన పెద్ద కాపులు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మత్స్యకారులు ఎదుర్కొంటున్న కొన్ని కీలక సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. పెద్దపట్టపుపాళెం గ్రామ మత్స్యకారులు తమ జీవనోపాధి కోసం నిత్యం గ్రామ సమీపంలోని సముద్రంలోకి వెళ్లాల్సి ఉంటుందని, అయితే, మార్గమధ్యంలో ఉన్న బకింగ్‌హామ్ కెనాల్ బ్రిడ్జి తీవ్రంగా దెబ్బతిందని పెద్ద కాపులు ఎంపీ గారికి వివరించారు. దీనిపై తక్షణమే స్పందించిన ఎంపీ గారు, మత్స్యకారుల ప్రయోజనాల దృష్ట్యా తన సొంత నిధులతో ఆ బ్రిడ్జికి మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎంపీ ల్యాడ్స్ నిధుల ద్వారా గ్రామంలోని ప్రధాన వీధికి సీసీ రోడ్డును మంజూరు చేస్తానని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి హామీ ఇచ్చారు.

# రూ.42.49 కోట్లతో త్రాగునీటి పథకానికి శ్రీకారం



**కావలి, జూన్ 6, ప్రభాతవార్త** రూ.42.49 కోట్ల రూపాయిల బృహత్తర త్రాగునీటి పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి తెలియజేశారు. స్ధానిక బాబూజీ నగర్ ఐడిఎస్ఎఫ్ టీ ట్యాంకు వద్ద రూ. 42.49 కోట్ల త్రాగునీటి పథకానికి ఎమ్మెల్యే శనివారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంబించారు. యూఐడిఎఫ్ పథకం ద్వారా రూ.22.80 కోట్లు, అమృత్ 2.0 ద్వారా రూ.14.50 కోట్లు నిధులను కేటాయించడం జరిగింది. 15వ ఆర్ధిక సంఘం నిధుల నుండి రూ.5.19 కోట్లతో తాగునీటి మౌళిక సదుపాయాల అభివృద్ధికి కేటాయించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. కావలి ప్రజలకు మెరుగైన నిరంతర తాగునీటి సరఫరా అందించడమే ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యం అన్నారు. బడుగు,బలహీన వర్గాల కాలనీలకు పూర్తి స్ధాయిలో తాగునీటి సౌకర్యం కల్పించనున్న భారీ పథకం అని తెలియచేశారు. అమృత పథకం కింద మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి భారీ అవినీతికి పాల్లడ్డారన్నారు. ఐదు వేల ఇళ్ళకు టోకరా పెట్టిన వీర ప్రతాప్ ధైర్యం గోప్పదన్నారు. రూ.14 కోట్లు డ్రా చేసుకున్న ఘనుడు కూడా ఆయన అన్నారు. అలాంటి ఘనుడు తిరిగి వచ్చి కావలిని అభివృద్ధి చేస్తాడట అన్నారు. ప్రజల చెవుల్లో పువ్వులు పెడతాడో క్యాలి ఫ్లవర్ పెడతాడో తస్మత్ జగ్రత్త అని ప్రజలను హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డిచేసిన పాపాలకి కావలి మున్సిపాలిటీ ప్రతి నెల 30 లక్షల రూపాయిలు నీళ్ల కోసం చెల్లించాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా ఆ కాంట్రక్టర్‌ల వద్ద తీసుకున్న లంచం తిరిగి ఇస్తే మొసపోయిన ఐదు వేల కుటుంబాలకు మంచినీటి ట్యాబ్ కనెక్షన్లు వేయిస్తే ప్రతాప్ రెడ్డి కాళ్ళు కడిగి సంతోషిస్తాన్నారు. అట్టి మంచి మనసులు దేవుడు ప్రతాప్ రెడ్డికి ఇవ్వాలని ఆ కనుగోలమ్మ,పోలేరమ్మ, శివయ్య దైవాలను కోరుకోని తిరిగి తీసుకున్న లంచం కాంట్రాక్టర్ ఇచ్చి ఐదువేల కుటుంబాలకు న్యాయం చేసే విధంగా ప్రార్ధించాలని ప్రజలకు సూచించారు. మాజీ ఎమ్మెల్యే పుట్టిన రోజుకు పెట్టిన ప్లెక్సీలు ఖర్చుతో ఆయన ఇంటిముందు రోడ్డు వేయడానికి ఖర్చు పెట్టి వుంటే శభాష్ అనే వాడిని తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జి. శ్రావణ్ కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికోండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబు రావు,మాజీ సోమశిల ప్రాజెక్ట్ ఛైర్మన్ కండ్లగుంట మధుబాల నాయుడు, జిల్లా అధికార ప్రతినిధి తటవర్తి రమేష్, వార్డ్ ఇన్‌చార్జ్ తటవర్తి వాసు, మాజీ కౌన్సిలర్ సరే మదన్ మోహన్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# చెత్తరహిత ఏపీ కోసం విజన్‌తో ముందడుగు మంత్రి నారాయణ

- జూలై నెలాఖరుకు 107 ప్రాసెసింగ్ ప్లాంట్లు పూర్తి
- రెండేళ్లలో దొంతాళి వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ అందుబాటులోకి మంత్రి కీలక ప్రకటన
- గత పాలకులది చెత్త పరిపాలన
- మాది ప్రజారోగ్య పరిరక్షణ
- 300 కోట్లతో ట్రీట్మెంట్ ప్లాంట్లు
- జూలైకల్లా మిగిలిన చెత్త క్లియర్



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త - వైద్యం** రాష్ట్రాన్ని చెత్తరహితంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్‌తో ప్రజారోగ్య పరిరక్షణ దిశగా అడుగులు వేస్తున్నామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. దొంతాళి డంపింగ్ యార్డ్‌లోని ప్రాసెసింగ్ ప్లాంట్ పనులను శనివారం స్వయంగా పర్యవేక్షించిన ఆయన, పనులు శరవేగంగా సాగుతుండటంపై సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడారు. దొంతాళిలో ఉన్న లక్ష టన్నుల చెత్తను ఈ నెలాఖరుకల్లా పూర్తిగా తొలగిస్తామని, అక్కడ జిందాల్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు కాబోతున్న వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌ను రెండేళ్లలో అందుబాటులోకి తెచ్చి ప్లాంట్‌కు 100 కిలోమీటర్ల పరిధిలో ఉన్న చెత్తను ఏ రోజుకారోజు బర్న్ చేస్తామని ప్రకటించారు.గత ప్రభుత్వం అవగాహన, విజన్ లేక చెత్త పరిపాలన చేసిందని, ప్రజలపై చెత్తపన్ను వేయడమే కాకుండా రాష్ట్రంపై 153 లక్షల టన్నుల చెత్తను వదిలివెళ్లిందని విమర్శించారు. 2014లో తాము శాంక్షన్ చేసిన ప్లాంట్లను గత పాలకులు రద్దు చేశారని, అవి పూర్తయి ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా రోజుకు వచ్చే 7 వేల టన్నుల చెత్త ఆ రోజే బర్న్ అయిపోయేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే 130 లక్షల టన్నుల చెత్తను తొలగించామని, మిగిలిన 23 లక్షల టన్నుల చెత్తను జూలై ఆఖరుకల్లా ప్రాసెస్ చేస్తామని తెలిపారు. ప్రస్తుతం గుంటూరు, విశాఖల్లోని ప్లాంట్ల ద్వారా రోజుకు 2,800 టన్నుల చెత్తతో విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని, తమ ప్రభుత్వం వచ్చాక మరో 6 వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు సీఎం అనుమతిచ్చారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ట్రీట్మెంట్ ప్లాంట్ల ఏర్పాటుకు సీఎం రూ.300 కోట్లతో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, జూలై నెలాఖరు నాటికి ఏపీలోని 107 ప్రాసెసింగ్ ప్లాంట్లను ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, ఎస్ ఈ జానీ, జిందాల్ కంపెనీ జనరల్ మేనేజర్ రామకృష్ణ, జిగ్మా కంపెనీ ప్రతినిధులు, నారాయణ విద్యాసమస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం 47వ డివిజన్‌లో జరుగుతున్న సర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు, బిఎల్ఏ, బిఎల్ఓలతో సమీక్షించి దిశ నిర్దేశం చేశారు. ఓటర్ల జాబితా సవరణ సర్వే ప్రక్రియ నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.

# SIRతో ఓటరు జాబితాలో సమూల మార్పులు

### సమష్టి కృషితో తప్పులు లేని సమగ్ర ఓటరు జాబితాలు






**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త** అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదుకావాలి టీడీపీ బీఎల్ఏలు SIRలో ఉత్సాహంగా పాల్గొనాలి వెంకటాచలం మండలం చెముడుగుంటలోని శ్రిడ్స్ కళ్యాణ మండపంలో ఓటరు జాబితాల సవరణ(SIR)పై తెలుగుదేశం పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు, నాయకులతో నిర్వహించిన సమావేశంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బీఎల్ఏలకు సోమిరెడ్డితో పాటు పలు కీలక సూచనలు చేసిన సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకులు జెన్ని రమణయ్య సోమిరెడ్డి మాట్లాడుతూ ఓటరు జాబితాల రివిజన్ ప్రక్రియ 24 ఏళ్ల తర్వాత ఎలక్షన్ కమిషన్ చేపట్టింది జూన్ 15 నుంచి జూలై 14వ తేదీ వరకు బీఎల్ఓలు ఇంటింటికీ వచ్చి ఓటర్ల వివరాలు సేకరిస్తారు జూలై 14న పోలింగ్ స్టేషన్ల పునర్ వ్యవస్థీకరణ చేపడుతారు జూలై 21వ తేదీ నాటికి ముసాయిదా ఓటరు జాబితాలు ప్రచురిస్తారు.

# వేసవి శిక్షణ శిబిరంలో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం




**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త - వైద్యం** జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు వేసవి శిక్షణ శిభిరాలు ఏప్రిల్ 28 నుండి జూన్ 6వ తేది వరకు నిర్వహించారు. శనివారం ముగింపు సందర్భంగా ఛైర్ పర్సన్ మేకపాటి శాంతి కుమారి విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే పలు కార్యక్రమాలు నిర్వహించామన్నారు. పుస్తక పఠనం, కథలు చెప్పించడం, చదివించడం, పుస్తక సమీక్షతో పాటు చిత్రలేఖనం, పేపర్ ఆర్ట్స్, స్పోకెన్ ఇంగ్లీష్, సులభ గణితం, చదరంగం, క్యారం, యోగా, డాన్స్ తదితర కార్యక్రమాలను నిర్వహించామని, ప్రతిరోజూ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కొత్త విషయాలు నేర్చుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కుమార్ రాజా, ఉప గ్రంథ పాలకురాలు సునీత, కృష్ణయ్య, శశిబాబు, ఇతర పాఠకులు పాల్గొన్నారు.

# ఆ 11 సీట్లు కూడా గోవిందా

- జనానికి చెత్త పన్ను వేసి.. రాష్ట్రాన్ని చెత్తకుప్పగా మార్చిన ఘనత వైసిపిదే
- పేదోడి నోళ్లు కొట్టి, మంచినీళ్లు దూరం చేసిన వైసిపికి విమర్శించే అర్హత లేదు
- 5,350 కోట్ల తాగునీటి నిధులను పక్కన పడేసిన వైసిపిది ప్రజాద్రోహ పాలన
- డిసెంబర్ కల్లా ప్రతి ఇంటికీ మంచినీరు
- 850 కోట్లతో నెల్లూరు రూపురేఖలు మారుస్తాం
- వైసిపి వదిలేసిన చెత్తను క్లియర్ చేస్తున్నాం
- సిమెంట్ ఫ్యాక్టరీలకు 130 లక్షల టన్నుల వ్యర్థాల తరలింపు
- 2 కే 20 లీటర్ల నీరు
- వైసిపి నిర్లక్ష్యం చేసిన ఆర్వో ప్లాంట్లకు మళ్లీ జీవం
- మంత్రి నారాయణ



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త – వైద్యం** వైసిపి ప్రజాద్రోహ పాలనపై రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో పేదల ఆకలి తీర్చి న 204 అన్నా క్యాంటీన్లను కక్షపూరితంగా మూసేసి, నిరుపేదల మంచినీటి పథకం ఎన్టీఆర్ సుజల ప్రవంతిని పక్కన పడేసిన వైసిపి నేతలకు అసలు విమర్శించే అర్హతే లేదన్నారు. నెల్లూరు నగరంలోని 13వ డివిజన్ యలమవారిదిన్నెలో శనివారం మంత్రి నారాయణ పర్యటించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ఓటర్ల జాబితా సర్వే ప్రక్రియను ఇంటింటికీ వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బిఎల్వోబిఎల్ఏలకు దిశా నిర్దేశం చేశారు. ఓటర్ల జాబితా సవరణ సర్వే నిబంధనలకను గుణంగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ తాను మంత్రిగా ఉన్నప్పుడు 2019లో ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ ద్వారా రాష్ట్రానికి తెచ్చిన 5,350 కోట్ల తాగునీటి నిధులను వాడకుండా వదిలేసి, ప్రజలకు దక్కాల్సిన మంచినీటిని వైసిపి దూరం చేసిందని మండిపడ్డారు. నెల్లూరులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి ప్రాజెక్టుల కోసం టీడీపీ ప్రభుత్వం 1,100 కోట్ల హడ్కో నిధులతో 960 కోట్లు ఖర్చు పెట్టి 91 శాతం పనులు పూర్తి చేస్తే వైసిపి ప్రభుత్వం కేవలం 160 కోట్లు ఖర్చు పెట్టలేక ఆ కీలక ప్రాజక్టులను అర్ధాంతరంగా ఆపేసిందని ఆరోపించారు. ప్రజలపై చెత్త పన్ను వేసి, రాష్ట్రవ్యాప్తంగా 153 లక్షల టన్నుల చెత్తను పేరుకుపోయేలా చేసిన ఘనత వైసిపిదేనని, ఈ ఘోర వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇలాగే అబద్ధాలు చెప్తూ పోతే గత ఎన్నికల్లో వచ్చిన ఆ 11 సీట్లు కూడా రాబోయే రోజుల్లో సున్నా అవ్వడం ఖాయమన్నారు. వైసిపి వదిలేసిన పెండింగ్ పనులన్నింటినీ తమ ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తోందన్నారు. నెల్లూరులో నిలిచిపోయిన 160 కోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మళ్లీ ప్రారంభించామని, రాబోయే డిసెంబర్ కల్లా ప్రతి ఇంటికీ మంచినీటి కనెక్షన్ ఇస్తామని, అలాగే నిలిచిపోయిన ఆర్వో ప్లాంట్లను పునరుద్ధరించి కేవలం 2 రూపాయలకే 20 లీటర్ల రక్షిత తాగునీటిని అందిస్తున్నామని వివరించారు. నెల్లూరు కార్పొరేషన్ అభివృద్ధి కోసం 850 కోట్ల ప్రత్యేక నిధులతో పనులు కూడా ప్రారంభమయ్యాయని తెలిపారు. నగరాల్లో కాలుష్యాన్ని, దుమ్మును నివారించడానికి ఎండ్‌టుఎండ్ రోడ్ల విధానాన్ని తెచ్చామని, నెల్లూరులో ఇప్పటికే 75 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు. తీవ్రమైన ఎండల నేపథ్యంలో రాష్ట్రంలో 50% శాతం హరితహారం సాధించడమే లక్ష్యంగా 15 నుండి 20 అడుగుల ఎత్తున్న పెద్ద చెట్లను నాటుతున్నామని పేర్కొన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం కోసం తాను ప్రపంచవ్యాప్తంగా తిరిగిన దేశాల అనుభవాలు, ఉత్తమ పద్ధతులతో రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ద్వారా వైసిపి వదిలేసిన చెత్తను క్లియర్ చేస్తున్నామని, ఇప్పటికే 130 లక్షల టన్నుల వ్యర్థాలను ప్రాసెస్ చేసి సిమెంట్ ఫ్యాక్టరీలకు తరలించామని మంత్రి నారాయణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత అశోక్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ ఊటుకూరు చంద్ర, ప్రెసిడెంట్ కాయల తిరుపతి, మాజీ కౌన్సిలర్ దేవదాసు, సీనియర్ నాయకులు ప్రభుదాసు, స్థానిక టీడీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనేత కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు



**గూడూరు, జూన్ 6, ప్రభాతవార్త** బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం కృషిచేసిన ఆదర్శ నేత చంద్ర రాజేశ్వరరావు అని సీపీఐ పట్టణ కన్వీనర్ యాదాల సునీల్ పేర్కొన్నారు. కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు జయంతి సందర్భంగా గూడూరు సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు తన వెయ్యి ఎకరాల ఆస్తిని పేదలకు దారాదత్తం చేశారని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని పేర్కొన్నారు. యువత కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావును ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. ఆయన తుది శ్వాస వరకు పేదల అభివృద్ధి కొరకు అనేక పోరాటాలు చేశారని పేర్కొన్నారు. త్వరలో చిల్లకూరు మండలంలోని పారిచర్ల వారి పాలెం దగ్గర సి.ఆర్ ఫౌండేషన్ వృద్ధుల ఆశ్రమాన్ని త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, చరణ్, మోహన్, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

## కోవూరు నియోజకవర్గ మై టిడిపి యాప్‌లో నెంబర్ 1గా నిలిచిన దొడ్ల మల్లికార్జున్



**ఇందుకూరుపేట, జూన్ 6, ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు దొడ్లమల్లికార్జున్ సరికొత్త రికార్డు సృష్టించారు. పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వ హిస్తున్నమై టిడిపి యాప్‌వినియోగం, సేవల విభాగంలో ఆయన నియోజ కవర్గ ంలోనే ప్రథమ (నెంబర్1) స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఇందుకూరుపేట మండలం కుడితిపాలెం గ్రామానికి చెందిన మల్లికార్జున్, పార్టీ బలోపేతం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తూ ఈ అరుదైన గుర్తింపును సాధించారు. మల్లికార్జున్ సాధించిన ఈ విజయ పట్ల కుడితిపాలెం గ్రామస్తులు, ఇందుకూరుపేట మండల యువత పార్టీ శ్రేణులు ఘనంగా హర్షం వ్యక్తం చేస్తున్నాయి. సేవే లక్ష్యం – పార్టీ అభివృద్ధే ధ్యేయం అనే నినాదంతో ముందుకు సాగుతున్న ఆయన అంకితభావం, నాయకత్వ పటిమ నేటి యువతకు ఎంతో గర్వకారణమని స్థానిక నేతలు కొనియాడారు. పార్టీ కోసం ఆయన చేస్తున్న కృషి మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, భవిష్యత్తులో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని నియోజకవర్గ ముఖ్య నేతలు, కార్యకర్తలు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త – క్రైమ్** నెల్లూరు వేదాయపాలెం వెంకటాచలం రైల్వే స్టేషన్ల మధ్య హౌసింగ్ బోర్డు కాలనీకి సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం చోటుచేసుకుంది. మృతునికి సుమారు 55 – 60 ఏళ్ళ మధ్య వయసు ఉంటుందని, మృతుడు కాఫీ కలర్ ఆఫ్ హాండ్స్ షర్ట్, గ్రే రంగు ప్యాంటు తెలుపు రంగు కట్ బనియన్, ధరించి ఉన్నాట్లు, మృతుడిని గుర్తించడానికి అతని వద్ద ఎటువంటి ఆనవాళ్లు లభించలేదని రైల్వే పోలీసులు తెలిపారు. జిఆర్పీ ఎస్సై హరిచందన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గంజాయి తరలిస్తున్న ముఠా పట్టివేత




**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త – క్రైమ్** నెల్లూరు నగరంలో గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, శనివారం తెల్లవారు జామున 5 నుండి 7 గంటల వరకు స్థానిక ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వద్ద పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా అటుగా వచ్చిన ఏపీఎస్ఆర్టీసీ బస్సును (నెం.ఏపి05జడ్5308) తనిఖీ చేయగా, అందులో అక్రమంగా గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించారు. దీనితో వెంటనే స్పందించిన పోలీసులు, నిందితులు అనీష్ కుమార్, అమిత్ కుమార్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 8.798 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో భాగంగా, నిందితులు రాజమండ్రిలో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద ఈ గంజాయిని కొనుగోలు చేశామని, దీనిని తిరుపతికి తరలించి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నామని అంగీకరించారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆపరేషన్‌లో సమర్థవంతంగా పనిచేసి నిందితులను పట్టుకున్న ఎస్సై పి. రమేష్ బాబు, జేకేవీఎన్ మురళి కృష్ణ, హెడ్ కానిస్టేబుల్ ఎం. కృష్ణయ్య, కానిస్టేబుల్స్ ఎస్కే రఫీ, ఎస్కే అజీజ్ బాషలను ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

## అప్రమత్తంగా ఉండండి, ప్రతి ఓటు కీలకమే

**- నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి**



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త – వైద్యం** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై అందరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పిలుపునిచ్చారు. ఓటరు జాబితాల ప్రక్షాళన, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవడంలో స్థానిక టీడీపీ నేతలు కృషి చేయాలన్నారు. సిటీ నియోజకవర్గంలోని ఆయన అడాప్ట్ తీసుకున్న 16వ డివిజన్ లోని 242 బూత్‌లో పర్యటించారు. ఓటర్ వెరిఫికేషన్‌లో నేరుగా పాల్గొన్నారు. సర్‌ప్రక్రియ ద్వారా ఓటరు జాబితాలు మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా తయారవుతాయని అభిప్రాయపడ్డారు. ప్రతి ఓటు కీలకమేనని, తప్పులు లేని ఓటర్ల జాబితాకు బిఎల్ఏలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పెనుబర్తి సాయిరాం, కస్టర్ ఇంచార్జి యస్వంత్ రెడ్డి, బూత్ కన్వీనర్ ఈ. సతీష్, యూనిట్ ఇంచార్జి కెవి. రెడ్డి, ఎస్‌కె. హనీఫ్, జనరల్ సెక్రటరీ హరి పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు




**వింజమూరు, జూన్ 6, ప్రభాతవార్త** వింజ మూరులోని శాఖ గ్రంథాలయంలో 40 రోజుల పాటు నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరం శని వారం ఘనంగా ముగిసింది. శాఖ గ్రంథాలయ అధికారి జ్యోతి కొండయ్య ఆధ్వర్యంలో ము గింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఏప్రిల్ 28వ తేదీ నుండి జూన్6వ తేదీ వరకు నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి తెలిపారు. గ్రంథాలయ సంస్థ చైర్‌పర్స న్ మేకపాటి శాంతకుమారి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె. కుమార్ రాజా ఆదేశాల మేరకు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే పలు కార్యక్రమాలు నిర్వహించారు. పుస్తక పఠనం, కథలు చెప్పించడం, చదివించడం, పుస్తక సమీక్షతో పాటు చిత్రలేఖనం, పేపర్ ఆర్ట్స్, స్పోకెన్ ఇంగ్లీష్, సులభ గణితం, చదరంగం, క్యారం, యోగా, డాన్స్ తదితర కార్యక్రమాలను నిర్వహించా రు. ప్రతిరోజూ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కొత్త విషయాలు నేర్చుకున్నారు. ముగింపు రోజున వివిధ పోటీ కార్యక్రమాలను నిర్వహించి, వివిధ అంశాల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు తదితర బహుమతులు అందజేశారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ విజ్ఞానంతో పాటు వినోదాన్ని అందించిన ఈ శిబిరంపై విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ తో ఓటరు జాబితాల్లో సమూల మార్పులు

**- అర్హులందరూ ఓటరుగా నమోదు కావాలి : కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి**




**నెల్లూరు రూరల్ , జూన్ 6 ప్రభాతవార్త** : నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంపై తెలుగుదేశం పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను ఎన్నికల కమిషన్ 24 సంవత్సరాల తర్వాత చేపడుతోందని తెలిపారు. తప్పులు లేని సమగ్ర ఓటరు జాబితాల తయారీకి ప్రతి బీఎల్ఏ, పార్టీ నాయకుడు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జూన్ 15 నుంచి జూలై 14 వరకు బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తారని, అనంతరం పోలింగ్ స్టేషన్ల పునర్వ్యవస్థీకరణ చేపడతారని వివరించారు. జూలై 21న ముసాయిదా ఓటరు జాబితాలు విడుదలవుతాయని, ఆగస్టు 20 వరకు అభ్యంతరాలు స్వీకరించి సెప్టెంబర్ 18లోపు వాటిని పరిష్కరించి సెప్టెంబర్ 22న తుది ఓటరు జాబితాలను ప్రకటిస్తారని చెప్పారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటరు వివరాల్లో తప్పుల సవరణ, అనర్హ ఓట్ల తొలగింపుకు కూడా ఈ ప్రక్రియలో అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఎస్ ఐ ఆర్ పూర్తయిన తర్వాత ప్రతి నియోజకవర్గంలో వేల సం ఖ్యలో చెల్లని ఓట్లు తొలగిపోయే అవకాశం ఉందన్నారు. బీఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ ఓటరు జాబితాల పరిశీలనలో బీఎల్ఏలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఇన్చార్జీలు, కోక్లస్టర్ ఇన్చార్జీలు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తైక్వాండోలో చిన్నారుల అద్భుత ప్రతిభ

**వారి విన్యాసాలతో ఆశ్చర్యపోయిన సోమిరెడ్డి**



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త–వైద్యం :** అల్లీపురంలోని పొక్కిరెడ్డి శేతువరామిరెడ్డి మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో తైక్వాండో జాతీయ పోటీల విజేతలకు ఆత్మీయ సత్కారం చేసిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిఇటీవల ప్రొద్దుటూరులో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో పతకాలు సాధించిన వీఎస్ఎస్ థైక్వాండ్ టీమ్ చిన్నారులు అభినందన కార్యక్రమం సందర్భంగా తమ ప్రతిభతో అందరినీ అబ్బురపరిచిన క్రీడాకారులు తైక్వాండో మాస్టర్లు, నేషనల్ రెఫరీలు మావిళ్ల లక్ష్మీనారాయణ, పవన్ కుమార్, విజయ్ ఆనంద్, ఆంజనేయులకు ప్రత్యేక అభినందన చిన్నారుల ప్రతిభను ప్రత్యక్షంగా చూసి ఆశ్చర్యం కలగడంతో పాటు చాలా సంతోషం వేసింది తైక్వాండో శిక్షణ మానసిక వికాసం, శారీరక దారుఢ్యానికి దోహదం చేయదంతో పాటు ఆత్మరక్షణకు ఉపయోగపడుతుంది బాలురతో పాటు బాలికలు కూడా తైక్వాండో శిక్షణ పొంది ఒక్కొక్కరు రెండు మెడల్స్ కూడా సాధించడం శుభపరిణామం శిక్షణ పొంది పోటీల్లో రాణిస్తున్న వారిలో ఎక్కువ మంది మా స్వగ్రామమైన అల్లీపురం ప్రాంతంతో పాటు సోమరాజుపల్లి, నరుకూరు, పెద్దచెరుకూరు, పొట్లపూడి, నెల్లూరు నగర చిన్నారులు ఉండటం విశేషం వీరిని స్ఫూర్తిగా తీసుకుని చిన్నారులందరూ ఆత్మరక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందాల్సిన అవసరం ఉందిపతకాలు సాధించిన చిన్నారులతో పాటు వారిని అద్భుతంగా తీర్చిదిద్దుతున్న మాస్టర్లకు కూడా అభినందనలువీఎస్ఎస్ తైక్వాండో అకాడమీలో శిక్షణ పొందుతున్న ఈ చిన్నారులకు మంచి భవిష్యత్తు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం క్రీడారంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారుల కోటాను 2 శాతం నుంచి 4 శాతానికి పెంచారు గత ఏడాది నిర్వహించిన డీఎస్సీలో 400 మందికి పైగా స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందారు ఐదేళ్ల అధికారంలో ఉండి ఒక్క టీచర్ పోస్టును భర్తీ చేయలేకపోయిన వైసీపీ నాయకులు, ఇప్పుడు 16 వేలకు పైగా పోస్టులను భర్తీ చేయడంతో జీర్ణించుకోలేక గగ్గోలు పెడుతున్నారు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు వేలాది మంది ఉపాధ్యాయులను నియమించడంపైనా రాజకీయాలు చేయడం వారికే చెల్లింది ప్రజల్లో కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే ఉద్దేశంతోనే వైసీపీ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారు.

## వ్యవసాయ రుణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



**(కోవూరు, జూన్6 ప్రభాతవార్త :** బ్యాంకులు ప్రధానంగా వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి సకాలంలో రుణాలు అందించేలా తగు చొరవ తీసుకోవాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎస్. మణిశేఖర్ అన్నారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం బ్యాంకర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న వివిధ సబ్సిడీ పథకాలపై ఖాతాదారుల్లో అవగాహన కల్పించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రధానంగా పీఎం సూర్యఘర్ పథకంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, ఈ పథకం కింద కూడా అర్హత గల లబ్ధిదారులకు రుణాలు అందించేలా బ్యాంకర్లు తగు చొరవ తీసుకోవాలన్నారు. చేనేత కుటుంబాలను కూడా గుర్తించి వారికి కూడా రుణాల ఎంపికలో ప్రాధాన్యత కల్పించాలన్నారు. ప్రతి బ్యాంక్ ప్రతి నెల సమావేశాలు ఏర్పాటు చేసి ఖాతాదారులకు పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్ మోసాలు, తదితర అంశాలపై వారిలో అవగాహన పెంచాలన్నారు. ఈ సమీక్షలో ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, ఆర్ఎస్‌వీటీ డైరెక్టర్ కన్నయ్య, కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, కెనరా బ్యాంక్ ఎఫ్ఎల్‌సీ రవి శంకర్, గురు స్వామి, ఉన్నారు.

## శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి



**(కోవూరు, జూన్6 ప్రభాతవార్త :** చిన్నారుల్లో తొలి దశలో తలెత్తే మానసిక ఎదుగుదల లోపాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకునేందుకే అందిస్తు శిక్షణా కార్యక్రమాలను అంగన్‌వాడీ కార్యకర్తలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని టీబీ, క్షయ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి తెలిపారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఈ పథకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవచేతన కార్యక్రమాలు చిన్నారులకు ఎంతో ఉపయోగకరం అన్నారు. ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త హౌస్ విసిట్ సమయంలో జన్యులోపాలు తదితర వాటితో ఇబ్బందులు పడుతున్న చిన్నారులను గుర్తించి అటువంటి వారిని వెంటనే ఏఎన్ఎం దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరం అని దీనిని పూర్తిస్థాయిలో వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి వెయ్యి రోజుల వరకు అత్యంత కీలకమైన దశ అని, ఈ సమయంలోనే ఆ శిశువు ఎదుగుదల, మెదడు పనితీరు ఆహారపు అలవాట్లను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనాసుజం సీడీపీవో టి. శారద డాక్టర్ నిరంజన్, సూపర్‌వైజర్లు నిర్మల, సుమిత్ర అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

## నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

**ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ జి. విజయభాస్కర్**



**కోవూరు, జూన్6 ప్రభాతవార్త :** ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా చేపట్టే పనుల్లో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ జి. విజయభాస్కర్ అన్నారు. కోవూరులోని బీసీ బాలకల వసతి గృహంలో నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్ల పనులను శనివారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే ప్రతి పనిలో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలతో పనులు సాగాలన్నారు. చేపట్టిన పనులు గడువులోగా పూర్తి చేసేలా పనులు పొందిన కాంట్రాక్టర్ తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాణానికి వాడే టైల్స్‌ను, పైపులను నిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఈ శ్రీనివాస్, ఏఈ జగదీష్, తదితరులు ఉన్నారు.

## టీబీ ముక్త భారత్ అభియాన్ సద్వినియోగం చేసుకోవాలి



**మోడేగుంట(కోవూరు,) జూన్6 ప్రభాతవార్త :** కోవూరు మండలం మోడేగుంట గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అందరికీ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కా ర్యక్రమాన్ని జిల్లా టీబీ, క్షయ నివారణాధికారి డాక్టర్ ఖాదర్‌వలి నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికైతే రెండు వారాల నుంచి దగ్గు జ్వరం ఆకలి లేకపోవడం ఆకస్మికంగా బరువు తగ్గడం వంటి లక్షణాలతో బాధపడుతుంటే అటువంటి వారు సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గళ్ల పరీక్షలు చేయించుకోవలన్నారు. ఒకవేళ ఈ పరీక్షల్లో క్షయ ఉన్నట్లు నిర్ధారణ అయితే ఆరు నెలల పాటు ఆ రోగికి బలవర్ధకమైన మందులను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఇటువంటి మంచి అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎంతమందికి ఛాతి పరీక్షలు నిర్వహించారు.. ఎంతమంది పేర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేశారు అనే విషయాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ సమన్వయకర్త జి. విజయకుమార్, ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిరంజన్, కోవూరు టీబీ యూనిట్ సూపర్‌వైజర్ సత్యనారాయణ, నవీన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## చిన్నారుల్లో మానసిక లోపాలు గుర్తించేందుకే నవచేతన



**(కోవూరు, జూన్6 ప్రభాతవార్త :** ప్రతి చిన్నారికి జీవితంలో అత్యుత్తమ ఆరంభాన్ని అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నవచేతన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హే నాసుజన్ తెలిపారు. కోవూరు మండలం గుమ్మల దిబ్బ ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఈ పథకంపై అవగా హన కల్పించారు. ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుంచి ఆరు ఏళ్ల వయస్సు చిన్నారుల్లో మా నసిక ఎదుగుదల తీరును కృత్రిమ మేదస్సు ద్వారా గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను రూపొందించిందన్నారు. ముఖ్యంగా చిన్నారుల్లో తొలి దశలో తలెత్తే మానసిక ఎదుగుదల లోపాలను గుర్తిం చి అవసరమైన చర్యలు తీసుకునేందుకే ఈ శిక్షణ అందిస్తుఆన్నమన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల్లో స్థూల, సూక్ష్మ చలనం నైపుణ్యాలు భాష వికాసం, జ్ఞాన వికాసం సామాజిక భావోద్వేగాలను నవచేతన ద్వారా అంచనా వేయడం జరుగుతుందన్నారు. పిల్లల ఎదుగుదలలో ప్రధానంగా 5 అంశాలపైనే అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. చిన్నారుల్లో పుట్టుకతో వచ్చిన లోపాలు, వ్యాధులు, జన్యుపరమైన లోపాలను గుర్తించి ఏఐ ఆధారిత స్క్రీనింగ్ ద్వారా యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి వెయ్యి రోజుల వరకు అత్యంత కీలకమైన దశ అని, ఈ సమయంలోనే ఆ శిశువు ఎదుగుదల, మెదడు పనితీరు ఆహారపు అలవాట్లను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే ఏఎన్ఎం దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా సీడీపీవో టి. శారదనవచేతన కార్యక్రమం ద్వారా చిన్నారుల శారీరక, మానసిక సమస్యలు గుర్తించి మెరుగైన వైద్యసేవలు నిర్వహించేందుకు ఈశిక్షణా కార్యక్రమం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిరంజన్, సూపర్‌వైజర్లు నిర్మల, సుమిత్రలు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

## నేడు కావలిలో ఎస్పీ బాలసుబ్రమణ్యం స్వర నీరాజనం



**కావలి, జూన్ 6, ప్రభాతవార్త** గాన గంధర్వులు ఎస్పీ బాలసుబ్ర మ ణ్యం జయంతి సందర్భంగా నేడు సాయంత్రం స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని కారొనేషన్ రీడింగ్ రూమ్ ఆవరణలో ఎస్పీ బాలసుబ్ర మణ్యం స్వర నీరాజనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్థానిక వివే కానంద పార్కు ప్రక్కన వున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు గాయకులు కారంచేటి నాగమల్లేశ్వర శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఎస్పీ బాలసుబ్రమణ్యం అభిమానులు, సంగీత ప్రియులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయావలసిందిగా కోరడం జరిగింది. నాగ మల్లేశ్వర శర్మ గతంలో ప్రముఖ గాయకులు జేఎస్ ఏసుదాస్ పాడిన స్వర మాధుర్యాన్ని ఆయన స్వరంతో పాడి కావలి పట్టణ ప్రజలను అలరించడం జరిగింది.

## ఏప్ఎల్ఎన్ అధికారులచేఉపాధ్యాయుల శిక్షణా కేంద్రం పరిశీలన



**రాపూరు, జూన్ 6, ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని సేవా భారత్ ట్రస్ట్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న జ్ఞాన ప్రకాష్ ఏప్.ఎల్.ఎన్(ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) మూడవ రోజు శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా స్థాయి అధికారులు పరిశీలించారు. జిల్లా విద్యాశాఖ కార్యలయం నుండి ఎ.ఎల్.ఎస్ కో ఆర్డినేటర్ ఎ. రమేష్ కుమార్, అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ అధికారి(ఉర్దూ)పి. కరీం ఖాన్‌లు ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదులలో జరుగుతున్న శిక్షణను, ఉపాధ్యాయులు బాగస్వామ్యాన్ని వీక్షించారు. భావి భారత నిర్మాణంలో ఎన్.ఈ.పి నిపుణ్ భారత్ పాత్ర కీలకమైందని వారు తెలిపారు. నూతన జాతియ విద్యా విదానం నెషనల్ ఎడ్యుకేషన్ పాలసీ అశయాలకు అనుగుణంగా ప్రాథమిక విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకోని రావాలని కోరారు. ప్రాథమిక తరగతులు(1 నుండి 3వ తరగతి) విద్యార్థులలో కనీసం చదవడం, రాయడం మరియు ప్రాథమిక గణిత నైపుణ్యాలను(ఎఫ్.ఎల్.ఎన్)పెంపోందించడమే నిపుణ్‌భారత్‌లక్ష్యమన్నారు. అరు రోజుల పాటు జరగనున్న శిక్షణలో నేర్చుకున్న నూతన విద్యా భోదనా పద్ధతులు, నైపుణ్యాలను కేవలం శిక్షణకే పరిమితం చేయకుండా సులభంగా అర్ధమయ్యేలా బోధించాలని కోరారు. ప్రతి ఉపాధ్యాయుడు అంకిత భావంతో పనిచేసి పిల్లల్లో అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడం ద్వారనే మెరుగైన బావి భారత సమాజాన్ని ఏర్పాటు చేయవచ్చన్నారు. రాపూరు మండల విద్యాశాఖాధికారులు గుండవోలు శ్రీనివాసులు, షేక్ జిలానీ బాషా, శిక్షణా రిసోర్స్ పర్సన్‌లు, పలువురు ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## కోరం లేక మండల సమావేశం వాయిదా



**ఉదయగిరి, జూన్ 6, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరి మండల పరిషత్ కార్యాలయ సమా వేశ మందిరంలో శనివారం జరగాల్సిన మండల సర్వ సభ్య సమావేశం కోరం లేని కారణంగా వాయిదా వేసి నట్లు ఎంపీడీవో సుకుమార్ తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి బంద గానిపల్లె ఎంపీటీసీ ఒక్కరు మాత్రమే హాజరైనందున కోరం లేకపోవడంతో వాయిదా వేయడం జరిగింద న్నారు. తిరిగి ఎప్పుడు నిర్వహించేది త్వరలో తెలియ జేస్తామన్నారు. ప్రతి సారి సమావేశాలు వాయిదా వేయడం ఏంటని బండగానిపల్లె సీపీఎం పార్టీ ఎంపీటీసీ కాకు విజయ ఎంపీడీవోని ప్రశ్నించడం జరిగింది. అలాగే సమావేశం ఎప్పుడు జరుగుతుంది, సమస్యలు ఎప్పుడు తీరుతాయి అనే కోణంలో ఆమె ప్రశ్నించడం జరిగింది. పల్లెల్లో సమస్యలు తిష్ట వేశాయని అన్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని సమస్యల పరిష్కార మార్గం చూపాలని ఆమె అన్నారు.

## ప్రతిభ చూపిన యాదవ్ విద్యార్థులకు పురస్కారాలు

**కలువాయి జూన్ 6 ప్రభాతవార్త** కలువాయి మండల యాదవ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదోవతరగతి పరీక్షలలో 480కిపైగా మార్కులు సాధించిన మండల పరిధిలోని యాదవ్ విద్యార్థులకు స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఘన సన్మానం,ప్రోత్స హ బహుమతులు నేడు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో యాదవ్ విద్యార్థులు ప్రజాప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు అందరూ సహకరించండి

**– "వక్ఫ్ బోర్డ్ భూమిలో అక్రమ బోర్డు తొలగింపు– వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ ఖుదావన్**



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త – అగ్రికల్చర్** ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్‌అజీజ్ ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ మండలం పొట్టేపాలెం గ్రామంలోని సర్వే నెం. 387/1లో గల 2.15 ఎకరాల వక్ఫ్ భూమిలో గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా ఏర్పాటు చేసిన బోర్డును రెవెన్యూ,పోలీసు శాఖల అధికారుల సమక్షంలో తొలగించామని నెల్లూరు జిల్లా ఇన్స్పెక్టర్ ఆడిటర్ ఆఫ్ వక్ఫ్ ఖుదావన్ తెలిపారు. సంబంధిత వక్ఫ్ భూమిని ఇటీవల స్వాధీనం చేసుకుని, భూమి పరిసర ప్రాంతాలను శుభ్రపరిచామని తెలిపారు. అనంతరం అధికారిక సర్వే నిర్వహించి, హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు సర్వే రాళ్లను ఏర్పాటు చేశామన్నారు. వక్ఫ్ ఆస్తులపై ఎటువంటి అక్రమ ఆక్రమణలు, అనధికారిక జోక్యాలను సహించబోమని, వక్ఫ్ భూముల పరిరక్షణకు అవసరమైన అన్ని చట్టపరమైన చర్యలు కొనసాగిస్తామని తెలిపారు. వక్ఫ్ ఆస్తులను కాపాడేందుకు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

## విద్యుత్ అంతరాయం

**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త – వైద్యం** నెల్లూరు టౌన్ పరిధిలో వున్న ఎం.జి.నగర్ సబ్ స్టేషన్ పరిధిలోని 33/11 కెవి డికెడబ్ల్యూ ఫీడర్ లో ట్రాన్స్ ఫార్మర్స్ పనుల కొరకు ప్రశాంతి నగర్, అంబేద్కర్ నగర్, నెల్లూరు క్లబ్ పరిసర ప్రాంతాలలో ఆదివారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తువున్నామని నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.శ్రీధర్ తెలిపారు. అందువల్ల విద్యుత్ వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలియచేశారు.

## కుటుంబ ఓటర్లను ఒకే యూనిట్‌గా చేర్చాలి : తహసీల్దార్





**వింజమూరు, జూన్ 6, ప్రభాతవార్త** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – సర్ కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితాను 100 శాతం పకడ్బందీగా రూపొందించాలని వింజమూరు తహసీల్దార్ జి. స్వర్ణ బీఎల్ఓలను ఆదేశించారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తహసీల్దార్ అధ్యక్షతన మండల పరిధిలోని బూ త్ లెవెల్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 2002 2025 సంవత్సరాల ఓటరు జాబితాను మ్యాపింగ్ చేసి,ఒక కుటుంబానికి సంబంధించిన ఓటర్లను మొత్తం ఒకే యూనిట్‌గా చేర్చి సమగ్ర సమాచారంతో రూపొందించాలన్నారు. 2002 నాటి జాబితాను ఆధారంగా చేసుకుని ప్రస్తుత ముసాయిదా జాబితాతో సరిపోల్చడం వల్ల కుటుంబ సభ్యులు వేర్వేరు బూత్‌లలో ఉండే సమస్య తీరుతుందని తెలిపారు. దీనివల్ల ఒకే కుటుంబ ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసే వెసులుబాటు కలుగుతుందన్నారు. మండల పరిధిలోని ప్రతి బీఎల్ఓ తన పోలింగ్ బూత్ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సమాచారాన్ని బి ఎల్ వో యాప్ నందు హౌస్ మ్యాపింగ్ చేయాలని సూచించారు. బీఎల్ఓలు సర్వే సమయంలో వారికి నిర్దేశించిన బూత్‌కు సంబంధించిన ఓటరు జాబితా, మ్యాప్‌ను తీసుకొని సర్వే నిర్వహించాలన్నారు. ప్రతి ఇంటిని జీపీఎస్ మ్యాపింగ్‌తో ఫోటో సహా మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే శ్రీనివాసరెడ్డి సూపర్వైజర్లు బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో కారు దగ్ధం



**మర్రిపాడు ,జూన్6,ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలోని కదిరినాయుడుపల్లి సమీపంలో 67వ నెంబర్ జాతీయ రహదారిపై శనివారం షార్ట్ సర్క్యూట్‌తో కారు దగ్ధమైంది. ప్రొద్దుటూరు నుంచి పెంచల కోనకు వెళుతున్న సమయంలో కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ప్రయాణీకులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి వెంటనే వాహనాన్ని నిలిపివేసి అందరినీ సు రక్షితంగా బయటకు తీసుకురావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ప్రయాణీకులు కారుకు దూరంగా వెళ్ళిన కొద్దిసేపటికే మంటలు మరింత వ్యాపించి కారు పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న మర్రిపాడు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికిచేరుకొని మంటలను అదుపు చేశారు. అయితే అప్పటికే కారు పూర్తిగా కాలిపోయింది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కూడా అక్కడికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. అధిక ఉష్ణోగ్రతలు, వాహనాల సాంకేతిక లోపాల కారణంగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉందని, జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులు వాహనాల పరిస్థితిని ముందుగానే తనిఖీ చేసుకొని తగిన జాగ్రత్తలు పాటించాలని మర్రిపాడు ఎస్ఐ బలరాంరెడ్డి సూచించారు.

## ముగిసిన గ్రంథాలయ వేసవి శిబిరాలు



**అనంతసాగరం ,జూన్6,ప్రభాతవార్త:** కేంద్రమైన అనంతసాగరంలోని గ్రంథాల యంలో ఏప్రిల్ 28 నుండి మొదలైన వేస వి శిబిరాలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు కేతా సుబ్బారెడ్డి బహుమతులు అందించారు. వైఎస్ఆర్‌సిపి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మెట్టుకూరు సుబ్బారెడ్డి గ్రంథాలయానికి ఆరు కుర్చీలను, విద్యార్థులకు స్వీటులు అందజేశారు. టిడిపి నాయకులు మెట్టుకూరు మనోజ్‌రెడ్డి విద్యార్థులకు విందు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా లైబ్రేరియన్ నారాయణరావు కృతజ్ఞతలు తెలిపారు. ఎంఇఒ–1 నారాయణ, ఎంఇఒ–2 కాటంరెడ్డిప్రభాకర్‌రెడ్డి ,నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు 11న వేలంపాట

**విడవలూరు, జూన్ 6ప్రభాతవార్త :** మండలంలోని రామతీర్థం గ్రామంలో ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ లైసెన్సు హక్కుల బహిరంగ వేలం, పనులకు సంబంధించిన సీల్డ్ టెండర్లను ఈ నెల 11న నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి. మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. ఉదయం 11 గంటలకు టెంకాయలు, పూజాద్రవ్యాల విక్రయం, కొబ్బరి చిప్పల సేకరణ, తాత్కాలిక అంగళ్ల నిర్వహణ, రంగులరాట్నం నిర్వహణతో పాటు బ్రహ్మోత్సవాల అనంతరం పూజాద్రవ్యాల విక్రయ హక్కులకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## అల్లీపురం హెచ్ఎంకు సోమిరెడ్డి నివాళి



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త–వైద్యం**

నెల్లూరు రూరల్ మండలం అల్లీపురం లోని సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మన్నెం రవీంద్రనాథ్ ఠాగూర్ మృతి కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున ప్రధానోపాధ్యాయులు నెల్లూరు జేమ్స్ గార్డెన్‌లోని రవీంద్రనాథ్ ఠాగూర్ నివాసానికి చేరుకుని ఆయన మృతదేహానికి నివాళులర్పించిన సర్వే పల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హెచ్ఎం మరణంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేయడంతో పాటు కుటుంబసభ్యులను పరామర్శించిన సోమిరెడ్డిప్రధానోపాధ్యాయులు రవీంద్రనాథ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబసభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానన్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

## అడిగితే చాలు.. అందుబాటులో ఎరువు

**పక్కదారి పట్టకుండా సరఫరాకు ప్రత్యేక ప్రణాళిక**



**కోట,జూన్ 6 ప్రభాతవార్త** ఎరువులు పక్కదారి పట్టకుండా ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళిక రూపొందించింది. వాటిని రైతులు ఆయా పంటలకు వినియోగించేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్ ద్వారా పర్యవేక్షించనుంది. దీని పనితీరు పై వ్యవసా య శాఖ అధికారులు సిబ్బంది ప్రవేటే వ్యాపారులకు శిక్షణ ఇస్తున్నారు.

**యాప్ వాడకం ఇలా:** రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ ,సహాయకుడు గతేడాది ఈ పంటలోనే వివరాలను తనిఖీ చేసి నమోదు చేస్తారు, ఇందులో రైతుల పేర్లు విస్తీర్ణణ,పంటలు మార్పునకు వెసులబాటు ఉంటుంది.గతేడాది నమోదుకాని వారుంటే మండల వ్యవసాయాధికారి దృష్టికి తీసుకెళ్లాలి.,ప్రస్తుతం 15 రోజులకోసారి యారియూ ఎక్కువగా వాడుతున్న ప్రాంతాల్లో పరిశీలించి వాస్తవమేమిటో తెలుసుకుంటారు. యాప్ ద్వారా ఎరువలు సరపరా జరిగితే ఏ ప్రాంతంలో ఎక్కువ వాడుతున్నారో తెలుసు కోవడంతో పాటు ఏసమయంలో ఎక్కడ కోన్నారో కూడా నమోదువుతుంది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇంటగ్రేటెడ్ ఫర్టిలైజర్,మేనేజ్‌మెంట్ సిస్టమ్ ( ఐఎఫ్ఎంఎస్)లో కూడా నమోదు చేయాల్సి ఉంటుంది.రైతులు ఈ అవకాశాన్ని చక్కగా ఉపయోగించుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎం.సుచ్చేంద్ర ప్రసాద్ కోరారు.

## చిక్కులుంటే సరి చేసుకోండి ..!

**కోట,జూన్ 6 ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం లబ్ది చేకూరాంటే తల్లుల బ్యాంకు ఖాతా,చరవాణీ నంబరు, ఆధార్, అనుసంధానం తప్పని సరి కుటుంబ సభ్యుల మ్యాపింగ్ సైతం కీలకమే ఇలా లేని కారణంగా గతేడాది జిల్లాలో చాల మంది విద్యార్థులకు ఈ పథకానికి దూరమయ్యారు. ఆ ఏడాది ఆధార్ కేంద్రాలు, బ్యాంకులు చూట్టు ప్రదక్షిణులు చేయాల్సి వచ్చింది. ఈ ఏడాది ఆసమస్య పునరావృతం కాకుండా ముందుస్తు జాగ్రత్తలు తీసుకొవాలని కోట మండల ఎంఇఒ 2 డి.మస్తానయ్య కోరారు. ఆయన శనివారం ప్రభాతవార్తతో మాట్లాడారు.బ్యాంకు ఖాతాలో నెలల తరబడి ఎటువంటి లావాదేవీలు నిర్వహించకపోయినా ఖాతా స్తంభించిపోయే ప్రమాదం ఉంది. అర్హులైన వారు బ్యాంకు కు వెళ్లి ఖాతా మనుగడను పరిశీలించుకోవాలి. ఏదైనా సమస్య ఉంటే సరిచేసుకోవాలి. ఆధార్, బ్యాంకు ఖాతా, చరవాణీ నంబరు ఒకదానితో ఒకటి అనుసంధానమై ఉండాలన్నారు. సచివాలయాల్లో సంక్షేమ సహాయకులకు ఆధార్ వివరాలిస్తే అది ఏబ్యాంకు చరవాణి నంబరుకు అనుసంధానమై ఉందన్న అంశాలు తెలుసుకోచ్చాని ఆయన చెప్పారు.

## సీఎం సహాయం అందుకోండి ఇలా..!

**కోట జూన్ 6 ప్రభాతవార్త** అనారోగ్యంతో బాధపడుతూ ఖరీదైన వైద్యం పొందలేని నిరుపేదలను ముఖ్యమంత్రి సహాయ నిధి ఆదుకుంటుంది. వైద్య చికిత్సల అనంతరం ఖర్చులు, రసీదులు ఎమ్మెల్యేలకు అందజేయాలి. వారి సిఫార్సుతో సీఎంఒకు అందజేస్తారు. అక్కడ రసీదులు పరిశీలన పూర్తయ్యాక దరఖాస్తుదారుల పేరిట చెక్కులు జారీ చేస్తారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రెండు వారాలకు ఒకసారి చెక్కులు విడుదల అవుతుండటంతో బాధితుల చేతికి త్వరగానే నగదు అందుతుంది. సహాయం పొందేందుకు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారు అర్హులు. తెల్ల రేషన్‌కార్డుదారులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. సాయం కోరే వారు ఏ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు, ఆసుపత్రి రిజిస్ట్రేషన్ పత్రం, చికిత్స ఖర్చుల వివరాలు తెలియజేయాలి. చికిత్స పూర్తయితే ఆ వివరాలు, ఖర్చులు, ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయినట్లు తుది రసీదులు సమర్పించాలి. బ్యాంకు ఖాతా సంఖ్య, ఆధార్ సంఖ్య జిరాక్స్ పత్రాలను వైద్య ఖర్చుల రసీదులకు జత చేయాలి. దరఖాస్తులు కలెక్టర్‌కి, తహశీల్దార్ కార్యాలయాలతో పాటు ఆన్‌లైన్‌లోనూ అందుబాటులో ఉంటాయి. దరఖాస్తులను కార్యాలయ సిబ్బంది పరిశీలించి వైద్య ఖర్చులు అవసరాన్ని బట్టి ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేస్తారు.ఇప్పటికి కోట మండలంలో బాధితులకు గూడూరు శాసన సభ్యులు డాక్టర్,పాశిం సునిల్ కుమూర్ రూ 8కోట్ల రూపాయాలను అందచేసి ఉన్నారు.

## హిందూ శ్మశాన వాటికను చెత్తకుప్పగా మారుస్తున్నారా?

**- మురికి నీటి పైపులు, పేడ దిబ్బలపై అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**



**బిట్రగుంట జూన్ 6 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీ పరిధిలోని హిందూ శ్మశాన వాటిక పవిత్రత ప్రశ్నార్థకంగా మారిందని బోగోలు చెరువు సంఘం అధ్యక్షుడు మద్దిబోయిన వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు.. కొందరు వ్యక్తులు తమ ఇళ్లలోని మురికి నీరు వెళ్లే పైపులను నేరుగా శ్మశాన వాటిక కాంపౌండ్లోకి మళ్లించడంతో పాటు పేడ దిబ్బలను కూడా అక్కడే ఏర్పాటు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయాన్ని పలుమార్లు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని వెంకటేశ్వర్లు విమర్శించారు. ప్రజల అంతిమ సంస్కారాలు జరిగే పవిత్ర స్థలాన్ని కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం కలుషితం చేస్తున్నా అధికారులు మోనంగా ఉండటం బాధాకరమన్నారు. శ్మశాన వాట ికలో దుర్వాసనలు వెదజల్లడం, అపరిశుభ్ర వాతావరణం నెలకొనడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల మనోభావాలకు సంబంధించిన ఈ అంశాన్ని అధికారులు నిర్లక్ష్యం చేయడం సరికాదని, వెంటనే స్థలాన్ని పరిశీలించి మురికి నీటి పైపులను తొలగించడంతో పాటు పేడ దిబ్బలను తొలగించి శ్మశాన వాటికను పరిశుభ్రంగా మార్చాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని మద్దిబోయిన వెంకటేశ్వర్లు హెచ్చరించారు.

## ప్రతిభకు పదునుపెట్టిన విజ్ఞాన శిబిరాలు

**– లైబ్రేరియన్ కె. రాజేశ్వరి**



**కొడవలూరు, జూన్ 6 ప్రభాతవార్త:** కొడవలూరు శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరాల ముగింపు కార్యక్రమాన్ని లైబ్రేరియన్ కె.రాజేశ్వరి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు వెంకయ్య మాస్టర్, చెంతాటి మోహ న్రావు హాజరయ్యారు. ప్రార్థన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించి గ్రం థాలయ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, విజ్ఞాన శిబిరాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, జ్ఞాపకశక్తి, పఠనాసక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. శిబిరాల్లో నేర్చుకున్న అంశాలను పునశ్చరణ చేసుకుంటూ మంచి విద్యా ర్థులుగా ఎదిగి, క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచిం చారు.అనంతరం చిత్రలేఖనం, చేతిపనులు, జ్ఞాపకశక్తి పరీక్ష, ప్రశ్నోత్తరాలు, చెస్, శ్రుతిలేఖనం తదితర పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. వేసవి శిబిరాలకే పరిమితం కాకుండా ప్రతిరోజూ గ్రంథాలయానికి వచ్చి పుస్తకపఠనాన్ని అలవాటు చేసుకోవాలని విద్యార్థులకుసూచించారు .జాతీయ గీతంతో కార్యక్రమం ముగియగా, హాజరైన వారందరికీ బిస్కెట్ ప్యాకెట్లు, పండ్లరసం పంపిణీ చేశారు.

## ఘనంగా వేసవి విజ్ఞాన శిబిరాల ముగింపు



**కొడవలూరు, జూన్ 6 ప్రభాతవార్త :** గత నెల 28వ తేదీన గ్రంథాలయాల్లో ప్రారంభమైన వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలు శనివారంతో ముగిశాయి. లైబ్రేరియన్ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శిబిరాల 41వ రోజు సందర్భంగా విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్, వేదిక్ మ్యాథ్స్ అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం యల్లాయ పాలెం గ్రామానికి చెందిన బడుగు శ్రీనివాసులు (మాజీ సర్పంచ్), ఎం. సుధాకర్, ఎన్. శ్రీనివాసులు, టి. వేణుగోపాల్‌రెడ్డి విద్యార్థులకు తెలుగు ఉక్తలేఖనం, పదఉచ్చారణ, సులభంగా తెలుగు నేర్చుకునే విధానాలపై మార్గనిర్దేశం చేశారు.వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాల్లో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## చేపల చెరువుల్లో చికెన్ వ్యర్థాల వినియోగంపై నిషేధం : సీఐ దుర్గా ప్రసాద్ రావు



**కొడవలూరు,జూన్ 6 ప్రభాతవార్త:** రామన్నపాలెం, మానెగుంటపాడు గ్రామాల్లో చేపల చెరువులను కొడవలూరు, విడవలూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఓ. దుర్గా ప్రసాద్‌రావు శనివారం సందర్శించారు. గ్రామాల్లో చేపలసాగు పరిస్థితులను పరిశీలించిన ఆయన, చెరువుల నిర్వహణ, నిబం ధనల అమలు అంశాలపై రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేపల చెరువుల్లో చికెన్ వ్యర్థాల వినియోగంపై నిషేధం ఉందని స్పష్టం చేశారు. ఇలాంటి వ్యర్థాలను ఉపయోగించడం పూర్తిగా నిబంధనలకు విరుద్ధమని, ఉల్లంఘిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు. చికెన్ వ్యర్థాల వాడకం వల్ల నీటి కాలుష్యం పెరిగి ప్రజారోగ్యానికి ముప్పువాటిల్లే అవకాశం ఉందని ఆయన తెలిపారు. నిబంధనలను ఉల్లం ఘించి చేపల సాగులో వ్యర్థాలను ఉపయోగిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత రైతులపై తప్పనిసరిగా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి చికెన్ వ్యర్థాలను అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటువంటి వాహనాలను వెంటనేసీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో చేపలసాగు పరిశుభ్రతతో,నిబంధనలకు అనుగుణంగాఉండాలని ఆయన సూచించారు.

## ఒక్క నిమిషం" పాటిస్తేనే విద్యుత్ సిబ్బందికి పూర్తి భద్రత : ఎస్.ఈ కె. రాఘవేంద్రం

**సేఫ్టీ పరికరాలు, సేఫ్టీ రూల్స్ పాటిస్తున్నామా? లేదా? ఒక్క నిమిషం ఆగి చెక్ చేసుకోవాలంటున్న ఎస్.ఈ.**



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త–వైద్యం :** ఎస్సీ, ఎస్టీ ఉచిత సోలార్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి పెండింగ్ వ్యవ సాయ సర్వీసులను వెంటనే మంజూరు చేయాలి అధికారులకు ఆదేశాలు డిజిటల్ కలెక్షన్స్ పై వినియోగదారులకు అవగాహన కల్పించాలి విద్యుత్ ప్రమాదాల నివారణకు " వన్ మినిట్ రూల్ " ఓఎం తప్పనిసరిగా పాటించాలి ఈ రోజు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మరియు గిలితి సోలార్ వెండర్స్‌తో సోలార్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్.ఈ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉచిత సోలార్ విద్యుత్ పథకంలో అర్హులైన లబ్ధిదారులకు వెంటనే సోలార్ యూనిట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు మరియు వెండర్స్‌కు ఆదేశించారు. ప్రతి డివిజన్‌లో సోలార్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రభుత్వ లక్ష్యయాలను సాధించాలని సూచించారు. విద్యుత్ రంగంలో పనిచేసే సిబ్బంది భద్రతకు అత్యున్నత స్థానం ఇవ్వాలని ఈ వన్ మినిట్ రూల్ తప్పనిసరిగా పాటించాలని ఈ నియమం ద్వారా ప్రతి పనికి ముందుగా కేవలం ఒక్క నిమిషం సమయం కేటాయించి అవసరమైన భద్రతా చర్యలను పరిశీ లించడం తప్పనిసరి చేసుకోవాలని దీని ద్వారా ప్రమాదాలను తగ్గించి సిబ్బంది ప్రాణాలు కాపాడుకోవచ్చని చిన్న నిరక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారి చేసే అవకాశం ఉన్నందున ఈ ఒక్క నిమిషం సమయం ప్రాణాలను కాపాడగలదని ఎస్సీ గారు తెలిపారు. విద్యుత్ శాఖ ఉద్యోగులు ఎక్కడైనా కరెంటు పనులు చేస్తున్నట్లయితే ముందుగా అక్కడ పని చేయడానికి కావలసిన సేఫ్టీ పరికరాలు తీసుకెళ్లాలి ఈ పరికరాలు సరిగా ఉన్నాయో లేదో సరిచూసుకోవాలి. ఆ తర్వాతే పని స్టార్ట్ చేయడం కంటే వన్ మినిట్ ముందు అక్కడ కరెంటు సప్లై బంద్ కావడానికి సబ్ స్టేషన్ నుంచి లైన్ క్లియరెన్స్ పొందామా లేదా సరిచూసుకోవాలి . అలాగే ఇండక్షన్ టెస్టర్ తో లైన్ లో విద్యుత్తు లేదని నిర్ధారించుకోవాలి . డబల్ ఫీడింగ్ లేకుండా జాగ్రత్తలు తీసుకుందామా పనిచేసే ప్రధా ప్రదేశంలో ఇతర ప్రమాదాలు లేవా టీం సభ్యులందరూ అప్రమత్తంగా ఉన్నారా అనేవి చెక్ చేసుకోవాలి ముఖ్యమంత్రి ముందుచూపుతో సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహిస్తూ ముందుగానే ఈ కార్యక్రమంపై దృష్టి సారించారని తెలిపారు. అలాగే ప్రతి సోలార్ వెండర్ రోజువారీ ప్రోగ్రెస్ నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. అలాగే వ్యవసాయ విద్యుత్ సర్వీసులు ఏవైనా పెండింగ్‌లో ఉంటే వెంటనే మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. డిజిటల్ కలెక్షన్స్ పెంపుపై వినియోగదారులకు అవగాహన కల్పించి, ఆన్‌లైన్ చెల్లింపులను ప్రోత్సహించాలని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రతి ఉద్యోగి అప్రమత్తంగా ఉండాలని, అదే విధంగా వినియోగదారులకు కూడా భద్రతాపరమైన సూచనలు తెలియజేయాలని పేర్కొన్నారు. ప్రత్యేకంగా ప్రతి ఓఎం సిబ్బంది ఒక్క నిమిషం" అనే భద్రతా నియమాన్ని తప్పనిసరిగా పాటించాలని ఎస్.ఈ సూచించారు. ఫీల్డ్‌లో అత్యవసరంగా విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేసే సమయంలో, ఎల్.సి తీసుకునే సమయంలో, హెచ్.టి మరియు ఎల్.టి లైన్లు ఒకే ప్రాంతంలో ఉన్న సందర్భాల్లో అనేక ప్రమాద అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో పోల్స్ ఎక్కే ముందు, ఎల్.సి తీసుకున్న తర్వాత, పనులు ప్రారంభించే ముందు ప్రతి ఉద్యోగి"ఒక్క నిమిషం" ఆలోచించి అన్ని భద్రతా చర్యలు సరిచూసుకుని మాత్రమే పనులు ప్రారంభించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి మనసులో "ఒక్క నిమిషం" అనే భద్రతా భావన నాటుకుపోవాలని, అది ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.అలాగే రెవెన్యూ కలెక్షన్లు పెంచడంతో పాటు విద్యుత్ అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, వినియోగదారులకు సంతృప్తికరమైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కావలి బెనర్జీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రాన్స్‌ఫార్మర్స్ లక్ష్మీనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజిలెన్స్ సుధాకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆత్మకూరు భాను నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోవూరు రమేష్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గూడూరు నరేంద్ర రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెల్లూరు రూరల్స్ ప్రసాద్ తదితరులు సోలార్ వెండర్స్ పాల్గొన్నారు.

## గడప వద్దే కంటి వెలుగు..

**మిక్కిలంపేటలో విపిఆర్ నేత్ర వాహనం సేవలు!**

**– ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిలకు గ్రామస్తుల కృతజ్ఞతలు**



కొడవలూరు,జూన్ 6 ప్రభాతవార్త: సామాన్యుడికి నాణ్యమైన వైద్యం అందాలనే లక్ష్యంతో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చేపట్టిన విపిఆర్ నేత్ర వాహనం సేవలు శనివారం మిక్కిలింపేటలో ప్రజలకు కొండంత అండగా నిలిచాయి. గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజలు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

**అధునిక వైద్యం.. అప్పటికప్పుడే అద్దాలు!** గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో వైద్య నిపుణులు అ త్యాధునిక పరికరాలతో ప్రజల కళ్లను పరీక్షించారు. కంటి సమస్యలతో బాధపడుతున్నవారికి తక్షణమే వైద్య సలహాలు ఇవ్వడమే కాకుండా, అవసరమైన వారికి అక్కడికక్కడే ఉచితంగా కంటి అద్దాలను అంద జేశారు. కంటి ఆపరేషన్లు, పరీక్షల కోసం పట్టణాలకు వెళ్లే పని లేకుండా, తమ గ్రామంలోనే ఈ సదుపా యం కల్పించడంపై వృద్ధులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజాసేవలో వేమిరెడ్డి దంపతులు ప్రజల ఆరోగ్యం పట్ల ఎంపీ, ఎమ్మెల్యేలు చూపుతున్న చొరవ అభినందనీయమని గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోదూరు చంద్రశేఖర్‌రెడ్డి, గండవరం2 నీటి సంఘం అధ్యక్షుడు కోదూరు సుధాకర్‌రెడ్డి, ఉప్పు మహేష్, ఉక్కాల నరసింహాలతో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్యంపై ఏఐ నిఘా

**- 0-6 ఏళ్ల పిల్లల ఆరోగ్య స్క్రీనింగు ఆధునిక సాంకేతికత**





**విడవలూరు, జూన్ 6 ప్రభాతవార్త:** మండలంలోని రామతీర్థం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 0 నుంచి 6 ఏళ్లలోపు చిన్నారుల ఆరోగ్య స్థితిగతులను పర్యవేక్షించేందుకు కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత స్క్రీనింగ్ విధానంపై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమర్నాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రామతీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు మాటాడుతూ చిన్నారుల ఎదుగుదలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూ చించారు. పుట్టినప్పటి నుంచి ఐదేళ్ల వయస్సు వరకు ప్రతి చిన్నారి ఆరోగ్య స్థితిని క్షుణ్ణంగా పరిశీలించి, ఆ వివరాలను ఏఐ ఆధారిత యాప్లో నమోదు చేయాలని తెలిపారు. తల్లులకు అనుకూలమైన సమయంలో, వారి సమక్షంలోనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్లు సి.హెచ్. సురేఖ, కోటేశ్వరి మాట్లాడుతూ"నవచైతన్యం ప్రాజెక్టు ప్రాధాన్యాన్ని వివరించారు. చిన్నారి జీవితంలో తొలి వెయ్యి రోజులు అత్యంత కీలకమని, ఆ కాలంలోనే సంపూర్ణ ఆరోగ్యానికి బలమైన పునాదులు పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ సుభాషిణి, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవి శిక్షణా శిబిరాలు సద్వినియోగం



**కోవూరు, జూన్6 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో గత నెల 28వ తేది ప్రారంభం అయిన వేసవి విజ్ఞాన శిబిరాలు శనివారంతో ముగిశాయని లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా రిటైర్డ్ తహసీల్దార్ బి. సురేంద్ర మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణ శిబిరాల్లో విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకున్నారన్నారు. ఇక నుంచి ప్రతి విద్యార్థి గ్రంథ పఠనం అనేది ఒక దినచర్యగా మలుచుకోవాలన్నారు. మహనీయుల, చరిత్రకారుల పుస్తకాలను ఆకళింపు చేసుకుని తమ మేదస్సును మరింత పదును పెట్టుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బి. భాస్కర్‌రావు, ఎస్‌కే రహంతుల్లా, శ్రీనివాసులు చిన్నారులకు పలు సూచనలు చేశారు. రిటైర్డ్ ఎంపీడీవో జయరామయ్య, ఆర్. సత్యనారాయణ, ఏ. సుబ్బారావు, తదితరులు ఉన్నారు,. అనంతరం విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

## వసతి గృహాల్లో స్ప్రేయింగ్ కార్యక్రమం



**కోవూరు, జూన్6 ప్రభాతవార్త :** జిల్లా మలేరియా అధికారి ఎం. సింహచలం ఆదేశాల మేరకు మలేరియా నివారణ మాసోత్సవాల్లో భాగంగా కీటకజనిత వ్యాధుల నిర్మూలన కార్యక్రమాన్ని శనివారం కోవూరు సబ్ యూనిట్ అధికారి నాగరాజు పర్యవేక్షణలో వసతి గృహాల్లో చేపట్టారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ, బీసీ బాలబాలికల వసతి గృహ సముదాయాల్లో రానున్న వర్షాకాలం దోమ ద్వారా వస్తున్న వ్యాధులను నియంత్రించేందుకు గానూ ఏసీఎంఫోకల్ స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా చేపట్టారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ ఇలియాజ్, ఏఎన్ఎంలు ఉమాదేవి, సుభాషిణి, ఎంఎల్‌హెచ్‌పీ ప్రయాంక, ఎంపీహెచ్ఏ సురేష్, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి అమ్మవారికి ఆల్మండర్ ప్యాన్లు వితరణ



బుచ్చి **జూన్ 6 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానానికి నెల్లూరుకు చెందినగుడిపాటి పవన్‌కుమార్ గుడిపాటి మాధురి దంపతులు భక్తుల సౌకర్యార్థం ఆల్మండరోవాల్‌ప్యాన్లు 10 విరాళంగా ఆలయ ధర్మకర్త పెన్నత్తురు సుమలతగారికి అం దజేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దాత గోత్రనామాలతో శ్రీమల్లికార్జునస్వా మి,కామాక్షి తాయికి ప్రత్యేక పూజలు చేయించి వారికి శేష వస్త్రంతో సత్కరించి తీర్ద ప్రసాదాలు అందజేశారు.

## సంగంలో రాళ్ళ చెలికలో కార్డెన్ సెర్చ్





**సంగం జూన్ 6 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని రాళ్ళ చెలిక ప్రాంతంలో పోలీసులు కా ర్డెన్ సెర్చ్ నిర్వహించారు. సిఐ శ్రీనివాసులురెడ్డి, సంగం ఎస్ఐ బోజ్యానాయక్, ఏఎస్‌పేట ఎస్ ఐ లానీ ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. కాలనీలో ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనీఖి చేశారు. అనుమానస్పద వ్యక్తుల వివరాలపై ఆచా తీశారు. పత్రాలు లేని 20 మోటార్‌సూకిళ్ళు,2 ఆటోలను స్వాధీనం చేసు కు న్నారు. వాహనాల పత్రాలు సమర్పించాలని యజ మానులకు సూచించారు. అసాంఘిక కార్యకలా పా లకు పాలుపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక చేశారు.సంగంలో ప్రతి ప్రాంతంపై నిఘా ఉంచను న్నట్లు తెలిపారు. అనుమానస్పద వ్యక్తుల సమా చారిన్ని వెంటనే అందించాలని సూచించారు.

## జేజేఎం పనులు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, జూన్6 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో ప్రస్తుతం జరుగుతున్న జలజీవన్ మిషన్ పనులు మరింత వేగ వంతం కావాలని ఆర్‌డ బ్ల్యూఎస్ ఎస్ ఈ జి. విజయభాస్కర్ అన్నారు. కో వూరులోని డీఈ కార్యాలయంలో శని వారం ఆయన ఐదు మండలాల ఏఈ లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలంలో జేజేఎం కింద చేపట్టే పనుల్లో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. అదేవిధంగా చేపట్టిన పనులు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేలా పనులు పొందిన కాంట్రాక్టర్లు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ లేదన్నారు. ఈ సమీక్షలో ఆర్‌డబ్ల్యూ ఎస్ డీఈ శ్రీనివాస్, ఐదు మండలాల ఏఈలు జగదీష్, హరికృష్ణ, హరిత, నవీన్, తదితరులు ఉన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి: సీఐ దుర్గాప్రసాద్



**కొడవలూరు, జూన్ 6 ప్రభాతవార్త:** మండలం లోని రామన్నపాలెం గ్రామంలో సైబర్ మో సా లు, పోక్సో చట్టం కేసులు, ఆస్తి సంబంధిత నే రాలు, డయల్ 100, 112 అత్యవసర సేవలు, శక్తియాప్ వినియోగం, మహిళలపై నేరాల నివా రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, హెల్మెట్ ధ రించడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కొడవలూరు సీఐ ఓ. దుర్గాప్రసాద్ రావు తెలిపారు. ప్రజలు సైబ ర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రహదారి భద్రతా నియమాలను పాటించాలని కోరారు. మహిళలు, చిన్నారుల భద్రతకు సంబంధించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యే విద్యార్థినికి సహకారం

### - కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థిని



**గూడూరు, జూన్ 6, ప్రభాతవార్త** గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరులో మల్లి శ్రావణి అనే విద్యార్థిని చదువుకు గూడూరు ఎమ్మెల్యే సహకారం అందించారు. చెన్నూరులో ఎన్నికల ప్రచారంలో భాగంగా విద్యార్థిని తండ్రి మరణిం చడంతో స్థానిక టీడీపీ నాయకురాలు మట్టం శ్రావణిరెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దీనితో ఆమె చదువుకు ఆటంకం కలగ కూడదని ఫీజును ఎమ్మెల్యే కడతాను అని హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు విద్యార్థినికి ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆర్థిక సాయం అందచేశారు. దీనితో ఆమె ఎంసిఏ పూర్తి చేసి 8.5 పర్సంటేజ్‌తో ఉత్తీర్ణత సాధించింది. దీనితో విద్యార్థిని ఎమ్మెల్యేని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డితో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## బూత్ లెవెల్ ఏజెంట్‌లతో ఎమ్మెల్యే సమీక్ష



**గూడూరు, జూన్ 6, ప్రభాతవార్త** గూ డూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బూత్ లెవల్ ఇన్చా ర్జిలతో ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆధ్వ ర్యంలో సమావేశం నిర్వహించారు. బూతుల వారీగా గతంలో ఉన్న ఓట ర్లు నూతన ఓటర్లు చేర్పులు మా ర్పులు గురించి చర్చించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవో అరుణ కుమారి ఎమ్మెల్యే సునీల్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర రాజు, మట్టం శ్రావణి రెడ్డి, భాస్కర్ రెడ్డి, అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## పలు మండలాలకు తహసీల్దార్ల నియామకం

**నెల్లూరు, జూన్ 6 ప్రభాతవార్త – కలెక్టరేట్** జిల్లాలోని పలు మండలాలకు తహసీల్దార్లను నియమిస్తూ జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా డిప్యూటీ తహసీల్దార్లుగా పని చేస్తూ తహసీల్దార్లుగా పదోన్నతి పొందిన పలువురికి పోస్టింగ్లు ఇచ్చారు. జిల్లా యువజన సంక్షేమ శాఖలో సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న ఎండీ గయాజ్ అహ్మద్‌ను గూడూరు ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారిగా ఆత్మకూరులో అడహక్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న పి. పద్మజా కుమారిని ఆదే మం డలంలో రెగ్యులర్ తహసీల్దారుగా ముత్తుకూరులో ఆడహక్ తహసీల్దార్ గా పనిచేస్తున్న జే.స్వప్నను అదే మండలం తహసీల్దారుగా కలిగిరి సీఎస్ డీటీగా పని చేసున్న ఏ. లక్ష్మి ప్రసన్నను కావలి ఆర్డీవో కార్యాలయ పరి పాలనాధికారిగా, సీతారామపురంలో ఆడహక్ తహ సీల్దార్గా పనిచేస్తున్న ఎసే ఫాజీహాను అదే మండల తహసీల్దార్‌గా కొడవలూరులో డిప్యూటీ తహసీల్దార్ పనిచేస్తున్న ఎం.సారంగపాణిని వెంకటాచలం తహసీల్దార్గా కావలిలో ఆడహక్ తహసీల్దార్గా పనిచేస్తున్న పి. శ్రావణ్ కుమార్ న్ను అదే మండలం తహసీల్దార్‌గా కొండాపురంలో ఆడహక్ తహసీల్దార్ పనిచేస్తున్న ఎం. సురేష్ బాబును తోటపల్లి గూడూరు తహసీల్దార్ కలెక్టరేట్ లో తహసీల్దార్గా పని చేస్తున్న వి. సుధీర్ నెల్లూరు రూరల్ తహసీల్దారుగా విడవలూరు తహసీల్దారుగా పనిచేస్తున్న కే. చంద్ర శేఖర్‌ను నెల్లూరు కలెక్టరేట్ తహసీల్దార్, ఏఎస్ పేట తహసీల్దార్‌గా పనిచేస్తున్న కే. అనిల్ కుమార్ను ఉదయగిరి తహసీల్దారుగా లింగసముద్రంలో ఆడహక్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఎం. కోటేశ్వరరావును కొండాపురం తహసీల్దార్ ఆత్మకూరులో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న బి. శాంతి స్వరూప్‌ను ఏఎస్ పేట తహసీల్దార్ నియమించారు.

## అనారోగ్య బాధితునికి ఎల్.ఓ.సి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



**కావలి, జూన్ 6, ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మన్నేపల్లి రోశయ్య అనారోగ్య సమస్యలతో వైద్యశాలలో చేరి శస్త్ర చికిత్స చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణా రెడ్డి వెంటనే స్పందించి బాధితునికి వైద్య చికిత్స కోసం ఎస్. ఓ.సి ద్వారా రూ.66.787 ల ఆర్థిక సహాయం మంజూరయ్యేలా సహకరించారు. ఈ సందర్బం గా శనివారం ఎమ్మెల్యే కార్యలయంలో సంబం దిత పత్రాలను ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం రోశయ్య కుటుంబ సభ్యులు మా ట్లాడుతూ క్లిష్ట సమయంలో తమకు అండగా నిలిచి వైద్య సహాయం అందించిన రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే దుగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## అత్యాధునిక పరికరంతో కంటి ఆపరేషన్లు ప్రారంభించిన నారాయణ హాస్పిటల్ వైద్యులు



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త – వైద్యం:** నెల్లూరులోని నారాయణ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ కంటి వైద్య విభాగంలో అత్యాధునిక సాంకేతికతతో కూడిన జేఈఐఎస్ ఎస్ లూమెరాఇ ( స్టీరియో కోక్సి యల్ ఇల్యుమినేషన్) మైక్రోస్కోప్ సేవలను నారా యణ మెడికల్ ఇన్స్ టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ పి. ఇందిర శనివారం ప్రారంభించారు. ఈ సందర్బం గా ఆమె మాట్లాడుతూ కంటి రోగులకు అ త్యున్నత స్థాయి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నారాయణ మెడికల్ ఇన్స్ టిట్యూషన్స్ ఎల్లప్పుడూ ఆధునిక వైద్య సాంకేతికతను అందుబాటులోనికి తీసుకువస్తుందని తెలిపారు. ఈ నూతన కంటి శస్త్రచికిత్స పరికరం ద్వారా కంటి శస్త్రచికిత్సలు మరింత ఖచ్చితత్వంతో, భద్రతతో నిర్వహించడానికి అవకాశం కలు గుతుందని పేర్కొన్నారు. ప్రజలకు ప్రపంచస్థాయి వైద్య సేవలను నెల్లూరులోనే అందించేందుకు సంస్థ కట్టు బడి ఉందన్నారు. అనంతరం నారాయణ మెడికల్ కళాశాల డీన్ డాక్టర్ పి. శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ సర్వేంద్రియానాం నయనం ప్రధానం అనే ఉద్దేశంతో తమ ఫౌండర్ ఛైర్మన్ డాక్టర్ పి. నారాయణ సుమారు కోటి రూపాయల వ్యయంతో ఈ పరికరాన్ని అందుబాటులో తెచ్చారని తెలిపారు. కంటి ఆపరేషన్లు ఈ పరికరంతో ఎంతో ఖచ్చితత్వంతో చేయవచ్చునని, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ఈ పరికరాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సదుపాయాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం నారాయణ హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరీ ష్ రావులపల్లి మాట్లాడుతూ కంటి వ్యాధుల విభాగం నిష్ణాతులైన వైద్యులతో ఎంతో పటిష్టంగా ఉందని, వారికి తోడు రెటీనా సర్జన్ కూడా అందుబాటులో ఉన్నారని తెలిపారు. వారందరూ సమర్ధవంతంగా చికి త్సలు అందించేందుకు అవసరమైన ప్రపంచస్థాయి ఎక్విప్మెంట్‌ను యాజమాన్యం అందిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నారాయణ హాస్పిటల్ కంటి వైద్య విభాగాధిపతి డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ పరికరంలోని ఇన్ స్టాంట్ రెడ్ రిఫ్లెక్స్, వెరీ హై కాంట్రస్ట్, ఆప్టిమం డీటెయిల్ రికగ్నిషన్, గ్గినాన్, హాలోజెన్ ఇల్యుమినేషన్ వంటి అత్యాధునిక సదుపాయాల వల్ల కంటి శస్త్రచికిత్సల సమయంలో స్పష్టత తెలుస్తుందన్నారు. ముఖ్యంగా కంటి శుక్లాల (క్యాటరక్ట్ ), రెటీనా, కార్నియా, ఇతర క్లిష్టమైన కంటి శస్త్రచికిత్సలను మరింత సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఈ పరికరం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ బిజు రవీంద్రన్, నారాయణ వైద్య విద్యాసంస్థల కోఆర్డినేటర్, ఆపరేషన్స్ హెడ్ డి.వి. రామారావు, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ్ కాంత్, హాస్పిటల్ ఏజీఎం ఎ.సి. శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణపట్నం పోర్టులో ఉచిత న్యాయ సేవ శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీనివాస్




**ముత్తుకూరు, జూన్ 6, ప్రభాతవార్త** ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం పోర్టులో ఉచిత న్యాయ సేవ శిబిరాన్ని నెల్లూరు జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యా యమూర్తి జి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్య దర్శి,సీనియర్ సివిల్ జడ్జ్ వై జెపద్మశ్రీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వై.జె పద్మశ్రీ మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టులో న్యాయ సేవా శిబిరాన్ని ప్రారంభిం చామని, ఈ కృష్ణపట్నం పోర్టులో పనిచేస్తున్న తూర్పు, ఉత్తర రాష్ట్రాల కార్మికులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అలాగే మీకు ఏమైనా సమస్యలు ఉంటే నెలకి రెండుసార్లు న్యాయ వాది బాబు రెడ్డి, పారా లీగల్ వాలంటరీ పెసల వేణుగోపాల్ ద్వారా తెలిపితే తాము న్యాయపరమైన సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. న్యాయ సహాయం భారతదేశంలో వ్యక్తులు మధ్య వచ్చే తగాదాలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవడానికి,అధిక కాలం పట్టటమేగాక అధిక శ్రమ ఖర్చులతో కూడిన పని అని, సాధారణ ప్రజలు ఈ ఖర్చును భరించలేరన్నారు. అయితే 39 (అ) రాజ్యాంగ అధికరణ ప్రకారం ప్రభుత్వం ఒక చట్టం ద్వారా నిర్దిష్టమైన ప్రణాళికతో ప్రజలకు ముఖ్యంగా ఆర్థికంగా, సామాజికంగానూ వెనుకబడిన వర్గాలకు నిరక్షరాసులకు, అంగవైకల్యం ఉన్న వ్యక్తులకు ఉచిత న్యాయసహాయం అందజేయాలన్నారు. ఈ దిశలో ప్రభుత్వం 1987 సంవత్సరంలో న్యాయ సేవాధికార సంస్థల చట్టాన్ని రూపొందించి దేశవ్యాప్తంగా అధికార సంస్థలని ఏర్పాటు చేసి ప్రతిష్టమైన ఉచిత సేవలు సమాజంలోని వెనుకబడిన వర్గాలకు, మహిళలకు అందజేయాలని సంకల్పించిందని తెలిపారు. అలాగే మీకు ఏమి అవసరమైనా తమ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోర్టు మేనేజర్ రవీంద్ర, సురేంద్ర, బాబ్జి, ఏ.ఎమ్.రాంబాబు, లాయర్ బాబి రెడ్డి, లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ గోపాల్ రెడ్డి, ఫసల్ వేణుగోపాల్, కోర్టు సిబ్బంది మోషే సుమతి తదితరులు పాల్గొన్నారు.

## డీకే విద్యార్థినిలకు ఆర్థిక చేయూత



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త– విద్య** నగరంలోని స్థానిక డి.కె. ప్రభుత్వ బాలికల జూనియర్ కళా శాలలో చదువుతూ ప్రతిభ కనపరచిన విద్యార్థినిల విద్యాభివృద్ధికి తోడ్పా టుని అందించడంలో బాగంగా ఉద్దేశంతో చెన్నై కి చెందిన శాంత రామన్ ఫౌండేషన్ నిర్వహ కులు అపర్ణ రూ.82,994ల నగదును విరాళం గా అందించారు. ఈ మొత్తాన్ని కళాశాలలోని వివిధ గ్రూపులకు చెందిన 45 మంది ప్రతిభా వంతులైన పేద ద్వితీయ సంవత్సరం విద్యార్థి నుల ఫీజుల చెల్లింపునకు వినియోగించేందుకు గాను శనివారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏం.రమణారెడ్డి కిఅందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, తమ కళాశాల విద్యార్థినులను ఎంపిక చేసి ఆర్థిక సహాయం అందించిన ట్రస్ట్ నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతిభావంతులైన విద్యార్థినులకు ఎంతో ఉపయోగపడుతుందని, వారి విద్యాభ్యాసాన్ని కొనసాగించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిద్దార్థ్, రామరాజు తదితరులు పాల్గొన్నారు

## ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలి



**కావలి, జూన్ 6, ప్రభాతవార్త** విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కావలి డిఎస్‌పీ వాకా వెంకటరమణ కోరారు. 10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనుపరిచిన ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల విద్యార్థులకు స్థానిక విశ్వశాంతి పాఠశాల నందు రత్నమ్మ పౌండేషన్ అధ్యక్షులు ఎంవీ ప్రసాదరావు ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు ఎస్‌కె భాషా అధ్యక్షతన ముఖ్య అతిధులుగా విచ్చేసిన డిఎస్పీ వెంకటరమణ టూ టౌన్ సిఐ గిరిబాబు చేతుల మీదుగా డివిజన్ స్థాయిలో ప్రతిభా పుం స్కారాలను మెమోంటోలు, బహుమతులు అందజేయడం జరిగింది. ముందుగా ప్రసాద్ రావు సతీమణి స్వర్గియ రత్నమ్మ చిత్రపతానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం డిఎస్పీ వెం కటరమణ ను దుశ్శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి రమణయ్య, రాయ పాటి దిలీప్ కుమార్, పీవీ రమణయ్య, దామా మధుసూధన్ రావు, అజిత్ బాబు, నందిపాటి రమేష్, లోకసత్తా మాల కొండా రెడ్డి, బ్రహ్మయ్య, మహబూబ్ బాషా, బాబ్జీ, చిరంజీవి, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## సాంకేతికతపై పొదుపు మహిళల్లో అవగాహన పెంచాలి



**కోవూరు, జూన్6 ప్రభాతవార్త** : పొదుపు గ్రూపు మహిళల్లో నూతన సాంకేతికతపై అవగా హన కల్పించేలా వీవోఏలు ప్ర త్యేక దృష్టి పెట్టాలని వెలుగు సీసీ మురళి అన్నారు. కోవూ రులోని సంఘమిత్ర కార్యాల య సమావేశ మందిరంలో శనివారం వీవోఏలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రూపు క్రమం తప్పకుండా రికార్డుల నిర్వహణ చేపట్టడమే కాకుండా పొదుపు సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించేలా వీవోఏలు తగు చొరవ తీసుకోవాలన్నారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను స్వయం ఉపాధిపై పెట్టి వారిలో ఆర్థాకాభివృద్ధి ఘనసీయంగా పెంచేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్బంగా వీఓఏలు వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో కోవూరు పరిధిలోని వీవోఏలు పాల్గొన్నారు.

## మంత్రి పొంగురు నారాయణచే ఎస్సీ, ఎస్టీ ఉచిత సోలార్ విద్యుత్ పథకం అమలుపై సమీక్ష



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త – వైద్యం** నెల్లూరు మెడికల్ కాలేజీ క్యాంపు ఆఫీ స్‌లో ఎస్సీ, ఎస్టీ ఉచిత సోలార్ విద్యుత్ పథకం అమలు తీరుపై పురపాలక శాఖ మంత్రి పొంగురు నారాయణ శనివారం స మీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా జి ల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.రాఘ వేంద్రంని పథకం అమలు పురోగతి, లబ్ధి దారుల ఎంపిక, సోలార్ ఏర్పాట్ల ప్రక్రియ ప్రస్తుతం జరుగుతున్న పనులపై మంత్రి అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ఉచిత సోలార్ విద్యుత్ సదుపాయం అందేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పథకం గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని తెలిపారు. అదే విధంగా ఈ పథకం అమలుపై అతి త్వరలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తానని, ఆ సమావేశానికి సంబంధిత వెండర్లు కూడా తప్పనిసరిగా హాజరు కావాలని మంత్రి ఆదేశించారు. ఈ పథకం అమలులో ఎలాంటి ఆలస్యం లేకుండా సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారునికి ఈ పథకం ప్రయోజనం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోలార్ జిల్లా నోడల్ అధికారి శేషాద్రి బాలచంద్ర, టౌన్ నెల్లూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్, డీఈఈలు అశోక్, సునీల్, అలాగే నెల్లూరు టౌన్ ఏఈ /ఏఈఈలు తదితరులు పాల్గొన్నారు.

## కిమ్స్ హాస్పిటల్స్‌లో గర్భిణీ స్త్రీల కోసం ప్రత్యేకమైన అవగాహన కార్యక్రమం



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త – వైద్యం:** నెల్లూరులోని కిమ్స్ హాస్పి టల్స్ (మదర్ చైల్డ్) సెంటర్‌లో శని వారం మొట్ట మొదటిసారిగా గర్భిణీ స్త్రీల కోసం ప్రత్యేకమైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శని వారం కిమ్స్ హాస్పిటల్లో నిర్వహించి నగర్భిణీ స్త్రీల అవగాహన కార్యక్ర మంలో వైద్యులు గర్భధారణ సమ యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమతుల్య ఆహారం, వ్యాయామం, రక్తహీనత నివారణ, టీకాల ప్రాము ఖ్యత, ప్రసవానికి ముందస్తు సన్నాహాలు, నవజాత శిశు సంరక్షణపై వివరంగా అవగాహన కల్పించారు. గర్భిణీలు క్రమం తప్పకుండా యాంటెనాటల్ చెకప్‌లు చేయించుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతమైన గర్భధారణను కొనసాగిస్తూ ఆరోగ్యకరమైన శిశువుకు జన్మనివ్వాలంటే సరైన పోషకాహారం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు, వైద్యుల సూచనలను పాటించడం ఎంతో ముఖ్యమని కిమ్స్ హాస్పిటల్, కిమ్స్ కడిల్స్, నెల్లూరు వైద్యులు తెలిపారు. గర్భిణీ స్త్రీలకు తల్లిపాల ప్రాముఖ్యత, సరైన పాలిచ్చే విధానాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా వైద్యులు మాట్లాడుతూ పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు పట్టించడం వల్ల శిశువు రోగనిరోధక శక్తి పెరుగుతుందని, తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందిస్తాయని వివరించారు. పుట్టిన తొలి ఆరు నెలల పాటు పురిటి బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అదనపు ఆహారం లేదా నీరు అవసరం లేదని సూచించారు. అలాగే తల్లిపాలు ఇవ్వడం వల్ల శిశువు ఆరోగ్యంతో పాటు తల్లి ఆరోగ్యానికీ ప్రయోజనం కలుగుతుందని, ప్రసవానంతర కోలుకోవడంలో సహాయపడటంతో పాటు కొన్ని వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుందని తెలిపారు. సరైన పాలిచ్చే భంగిమలు, శిశువును సరిగ్గా పట్టుకునే విధానం, తల్లిపాలపై ఉన్న అపోహలను నివృత్తి చేస్తూ గర్భిణీల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు ఆసక్తిగా పాల్గొని విలువైన సూచనలు తెలుసుకున్నారు.అలాగే గర్భిణీ స్త్రీలు తమ సందేహాలను వైద్యులను అడిగి నివృత్తి చేసుకోగా, కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ సమాజంలో తల్లి శిశు ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు చిన్నపాటి ఆటలు, ఫోటో షూట్ నిర్వహించి వారిని సాంప్ర దాయ పద్దతిలో సత్కరించి తగిన బహుమతులు ప్రధానం చేశారు. ప్రముఖ యోగా టీచర్ ప్రవీణ లతలు మాట్లాడుతూ ప్రాణాయామం, సులభమైన స్ట్రెచింగ్ వ్యాయామాలు ధ్యానం చేయడం మంచిదని, ప్రతిరోజూ తేలికపాటి నడకతో పాటు యోగా చేయడం వలన తల్లి, శిశువు ఆరోగ్యానికి మంచిదని, మానసిక వత్తిడికి గురికాకుండా ఉంటారని తెలియచేశారు. యోగా ప్రారంభించే ముందు తప్పనిసరిగా ప్రసూతి వైద్యుల సలహా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సీనియర్ గైనకాలజిస్ట్‌లు డాక్టర్. మోహన సాయి రూప, డాక్టర్. రేఖ రెడ్డి, డాక్టర్. మంజూష, నియోనాటాలజిస్ట్ డాక్టర్. ఎం వెంకట్ నవీన్, పీడియా ట్రిషన్ డాక్టర్. ఆర్ భార్గవ్, పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్. ఆర్ మురార్జీ, న్యూరో ఫిజీషియన్‌లు డాక్టర్. జి. సంఘమిత్ర, డాక్టర్. వి. అభినయ రెడ్డి, డెర్మటాలజిస్ట్, కాస్మెటాలజిస్ట్ డాక్టర్. షేక్. గులాబీ, డైటీషి యన్ ఎం. పూజిత,యూనిట్ హెడ్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి ప్రియ లక్ష్మి, పాల్గొన్నారు.

## తల, మెడ క్యాన్సర్లు - ముందస్తుగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చు

### నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డా.దీప్తి ఆళ్ల



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త – వైద్యం** భారతదేశంలో వేగంగా పెరుగుతున్న క్యాన్సర్లలో తల, మెడ క్యాన్సర్లు ముఖ్యమైనవని నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డా. దీప్తి ఆళ్ల పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ నోరు, నాలుక, గొంతు, స్వరపేటిక, ముక్కు, సైనస్‌లు, మెడ ప్రాంతాల్లో వచ్చే క్యాన్సర్లను తలమెడ క్యాన్సర్లుగా పరిగణిస్తారు. మన దేశంలో ము ఖ్యంగా పొగాకు నమలడం, గుట్కా, పాన్ మసాలా, ధూమ పానం, మద్యపానం కారణంగా ఈ క్యాన్సర్లు అధికంగా కనిపిస్తు న్నాయి. తల, మెడ క్యాన్సర్లకు కొన్ని ముఖ్యమైన హెచ్చరిక సంకేతాలు ఉంటాయి. నోటిలో మూడు వారాలకు మించి తగ్గని పుండ్లు, నోటిలో ఎరుపు లేదా తెలుపు రంగు మచ్చలు, మింగేటప్పుడు నొప్పి, గొంతు బొంగురుగా మారడం, మెడలో గడ్డలు కనిపించడం, నోరు సరిగా తెరవలేకపోవడం, చెవి నొప్పి లేదా కారణం లేకుండా బరువు తగ్గడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఈ లక్షణాలు రెండు వారాలకుపైగా కొనసాగితే వెంటనే వైద్యులను సంప్రదించడం అవసరం అన్నారు. ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తిస్తే చికిత్స ఫలితాలు చాలా మెరుగ్గా ఉంటాయని, ప్రస్తుతం శస్త్రచికిత్స, రేడియేషన్ థెరపీ, కీమోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, ఇమ్యూనోథెరపీ వంటి ఆధునిక చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయన్నారు. క్యాన్సర్ స్థానం, దశ, రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి చికిత్సను నిర్ణయిస్తారన్నారు. తల, మెడ క్యాన్సర్ల నివారణలో పొగాకు, గుట్కా, ధూమపానం, మద్య పానానికి దూరంగా ఉండటం అత్యంత ముఖ్యమైన విషయమన్నారు. అలాగే నోటి పరిశుభ్రతను పాటించడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధిని ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. నోటిలో తగ్గని పుండ్లు, మెడలో గడ్డలు లేదా గొంతు సంబంధిత సమస్యలు ఉంటే ఆలస్యం చేయకుండా నిపుణులైన వైద్యులను సంప్రదించాలన్నారు. ముందస్తు గుర్తింపు ప్రాణాలను కాపాడుతుందని ఆమె పేర్కొన్నారు.

## కలిగిరిలో కార్టన్ సర్చ్



**కలిగిరి, జూన్ 6, ప్రభాతవార్త;** కలిగి రిలో శనివారం తెల్లవారు జాము నుం డి సిఐ సుబ్బారావు ఆధ్వర్యంలో కార్టన్ సర్చ్ జరిగింది. కలిగిరిలోని మసీదు సెంటరునుండి కలిగిరి ప్రాథ మిక వైద్య శాల వరకు ఈ కార్టన్ సర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో అను మానంగా ఉన్న 56బైక్‌లు, 4ఆటోలను పోలీసులు గుర్తించి ఆర్టీసీ బస్టాండు ఆవరణంలో ఉంచారు. కలిగిరి సర్కిల్ పరిదిలోనికలిగిరి, కొండాపురం, వింజ మూ రు,జలదంకి స్టేషన్లకు చెందిన యస్ఐలు పోలీసు శిబ్బంది ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా సిఐ మా ట్లాడుతూ ఎవరివద్దనైనా దొంగబైకులు ఉన్నా, లేదా ఎవరైనా మారక ద్రవ్యాలు కలిగి ఉన్నా, గంజాయి మత్తు పదార్థాలు కలిగిఉన్నారా కొత్త వ్యక్తులెవరైనా తిరుగుతున్నారా! అనేక్రమంలో ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.జిల్లా యస్పీ ఆదేశాలమేరకు కలిగిరిలోని మసీదు సెంటరునుండి ప్రభుత్వం ఆసుపత్రి పరిదిలో పోలీసులు చెకింగ్‌లు చేయడం జరిగిందన్నారు. ఇందులోఅనుమానంగా ఉన్న 56 బైకులను,4ఆటోలును స్వాదీన పచుకొని తీసుకురావడం జరిగిందన్నారు. సరైన పత్రాలు చూపించినవారికి వారి బైకులను అప్ప జెప్పడం జరుగుతుందన్నారు.

